


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 82, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 శుక్రవారం - 19 - ఏప్రిల్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## బెయిల్ కోసం కేజ్రీవాల్ మామిడిపండ్లు తింటున్నారు

కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ పెరిగేలా మామిడి పండ్లు, స్వీట్లు తింటున్నారన్న ఈడీ

వాటి వల్ల బ్లడ్ షుగర్ పెరిగితే బెయిల్ అడగాలనేది కేజ్రీవాల్ ప్లానంటూ వ్యాఖ్య


2

## ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా

వెబ్‌డెస్క్: ఓటుకు నోటు వ్యవహారంపై సీబీఐ విచారణ చేపట్టాలన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సుప్రీంకోర్టు వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్

## రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి


2

- బీజేపీ 150 కంటే తక్కువ సీట్లలో గెలుస్తుందన్న రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి కౌంటర్
- ఈవీఎంలపై కాంగ్రెస్ ఆరోపణలు చేయడం మీద స్పందించిన అమిత్ షా
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారని గుర్తు

# ఎన్నికల సమరం హోరాహోరీగా



అమరావతి : ఏపీలో ఎన్నికల సమరం హోరాహోరీగా మారింది. ప్రధాన పార్టీల అధినేతలు ప్రచారం వేగం పెంచారు. నేటి నుంచి నామినేషన్లు ప్రారంభం కావటంతో వ్యూహాలకు పదును పెడుతున్నారు. గెలుపు పైన ప్రధాన పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. **మిగతా 2లో..**

## ఇంత నిక్కృష్ట రాజకీయం కేవలం ఎన్నికలలో లాభం కోసమేనా?



హైదరాబాద్: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తాజాగా ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనే విషయం తేలిపోయిందని చెప్పారు. మేడిగడ్డ దగ్గర కాఫర్ డాం కట్టి, మరమ్మతులు చేసి, నీళ్లు ఎత్తిపోసి రైతులను ఆదుకోమని కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారని... డిపార్ట్ మెంట్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చిన తర్వాత కడతామని ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముందుకు వచ్చిందని తెలిపారు. కానీ... కాంగ్రెస్ ప్రభుత్వం కుత్సితమైన చిల్లర రాజకీయం చూస్తూ, రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, కేసీఆర్ ను బద్నాం చేయాలనే ఒకే ఒక అజెండాతో... కాఫర్ డ్యామ్ కట్టకుండా రైతులను నిండా ముంచాలని చూస్తోందని దుయ్యబట్టారు. ఇంత నిక్కృష్ట రాజకీయం కేవలం ఎన్నికలలో లాభం కోసమేనా? అని ప్రశ్నించారు.

## నేడు తొలి సమరం!


2

దేశవ్యాప్తంగా తొలిదశ సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19న జరగనున్నాయి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని 80 స్థానాలకు మొత్తం ఏడు దశల్లో పోలింగ్

# ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..

- ఉదయం పొలం బాట..! సాయంత్రం రోడ్డు షోలు..!!
- ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లనున్న కేసీఆర్
- లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది



వివరాలు 2లో..

హైదరాబాద్ : తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశం ముగిసింది. దాదాపు రెండున్నర గంటలకు పైగా ఈ సమావేశం కొనసాగింది. 17 ఎంపీ నియోజకవర్గాల అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల విలువ చేసే చెక్కులను కూడా కేసీఆర్ అందించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం, అనుసరించే వ్యూహంపై గులాబీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు సమాచారం. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో

## నేటి నుంచి రేవంత్ జిల్లాల పర్యటన.. షెడ్యూల్ ఇదిగో!



హైదరాబాద్: లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. కేరళ ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించారు. ఈ సాయంత్రం ఆయన హైదరాబాద్ కు చేరుకోనున్నారు. రేపు మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఆయన పాల్గొంటారు. కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడతారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. 20న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హజరవుతారు. 20వ తేదీ సాయంత్రం కర్ణాటక ప్రచారంలో పాల్గొంటారు. 21న భువనగిరిలో చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొంటారు. 22 ఉదయం ఆదిలాబాద్ సభ, 23న నాగర్ కర్నూల్ లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారు. 24 ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో ప్రసంగిస్తారు. మరోవైపు కేరళ పర్యటనలో వయనాడ్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి మద్దతుగా రేవంత్ ప్రచారాన్ని నిర్వహించారు. కాబోయే ప్రధాని రాహుల్ అని రేవంత్ జోస్యం చెప్పారు.

## తెలంగాణకు కేంద్రం పదేళ్లలో రూ.10 లక్షల కోట్లు కేటాయించింది


2

తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్న కిషన్ రెడ్డి

తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్న కేంద్రమంత్రి

# వైఎస్ జగన్ ఆస్తుల కేసు సీబీఐ కోర్టులో మరోసారి విచారణ వాయిదా


వివరాలు 2లో..

నాంపల్లి సీబీఐ కోర్టులో సీఎం జగన్ ఆస్తుల కేసుల విచారణ

జగన్, ఇతర నిందితుల డిశ్చార్జి పిటిషన్లపై విచారణ

తదుపరి విచారణ ఈ నెల 30కి వాయిదా

## సీఎం జగన్ యాత్ర పై నిఘా కీలక నిర్ణయాలు..!!


2

ఏపీలో ఎన్నికల సంగ్రామం కీలక దశకు చేరింది



# నేడు తొలి సమరం!

లక్నో: దేశవ్యాప్తంగా తొలిదశ సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19న జరగనున్నాయి. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా ఢిల్లీని కైవసం చేసుకునేందుకు కీలకమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని 80 స్థానాలకు మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19న మొదటి దశలో ఎనిమిది స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

తొలి దశ నియోజకవర్గాలు ఇవే..

ఉత్తర ప్రదేశ్‌లో తొలి దశలో ఎన్నికలు 8 నియోజకవర్గాల్లో జరగనున్నాయి. అవి పిలిభిత్, సహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజ్నోర్, నగీనా, మొరాదాబాద్, రాంపూర్. వీటిలో ఐదు సహారన్‌పూర్, కైరానా, బిజ్నోర్, మొరాదాబాద్, రాంపూర్ జనరల్ నియోజకవర్గాలు కాగా మిగిలినవి రిజర్వ్‌డ్ స్థానాలు. గత సార్వత్రిక ఎన్నికల్లో అధికార భారతీయ జనతా పార్టీ (%దీజ్రీ%) ఈ ఎనిమిది సీట్లలో కేవలం మూడింటిని మాత్రమే గెలిచింది. అవి పిలిభిత్, కైరానా, ముజఫర్‌నగర్. సమాజ్‌వాదీ పార్టీ మొరాదాబాద్, రాంపూర్ స్థానాలను గెలుచుకోగా, బహుజన్ సమాజ్ పార్టీ సహరాన్‌పూర్, బిజ్నోర్, నగీనా స్థానాలను కైవసం చేసుకుంది.

### తెలంగాణకు కేంద్రం పదేళ్లలో
## రూ.10 లక్షల కోట్లు కేటాయించింది

హైదరాబాద్: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు కేటాయించిందని కేంద్రమంత్రి, ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనపై ఇప్పటి వరకు ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను ఎవరినీ బెదిరించలేదని... ఎవరిపైనా పక్షపాత ధోరణితో వ్యవహరించలేదన్నారు. తనపై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తనపై విమర్శలు చేసిన వారికి ప్రజలు గతంలోనే బుద్ధి చెప్పారన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అభివృద్ధి కోసం పని చేశానని భావిస్తేనే ఓటేయాలన్నారు. తనను మళ్లీ గెలిపించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### సీఎం జగన్ యాత్ర పై నిఘా
## కీలక నిర్ణయాలు..!!

అమరావతి: ఏపీలో ఎన్నికల సంగ్రామం కీలక దశకు చేరింది. నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ప్రధాన నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. విజయవాడ కేంద్రంగా జగన్ పైన జరిగిన రాయి దాడి సంచలనంగా మారింది. దీని పైన విచారించిన పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన రాజకీయంగా దుమారానికి కారణమైంది. ఈ ఘటన తరువాత పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జగన్ యాత్ర పైన నిఘా పెంచింది. భద్రతలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జగన్ పైన దాడి చేసిన వారిని పోలీసులు గుర్తించారు. విజయవాడ సెంట్రల్ కు చెందిన దుర్గారావు, సతీష్ ఈ దాడికి కారుకులుగా చెబుతున్నారు. వీరిని పోలీసులు విచారించినట్లు తెలుస్తోంది. సిమెంట్ రాయి ముక్కతో దాడి చేసినట్లు నిర్ధారించారు. జగన్ పైన దాడిని ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంది. వీఐపీల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని నిర్దేశించింది. దీంతో, జగన్ భద్రతలో భాగంగా ఇప్పటికే యాత్రలో గజమాలలు, పూలు వేయటాన్ని అధికారులు నిషేదించారు. అదే విధంగా బస్సు కు ముందు వంద అడుగుల వరకు రోప్ పార్టీతో రక్షణ ఏర్పాటు చేసారు. రాత్రి సమయాల్లో బస్సు పైన నుంచి యాత్రలో పాల్గొనకండా షెడ్యూల్ రూపొందించాలని పార్టీ నేతలకు సూచించారు. ఇప్పుడు తాజాగా మరికొన్ని చర్యలు చేపట్టారు. జగన్ బస్సు యాత్ర పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. బస్సు యాత్ర సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సీసీ కెమేరాలతో ఒక వాహనం కొనసాగనుంది. 360 డిగ్రీల కోణంలో ఈ కెమేరా వ్యవస్థ పని చేయనుంది. సీసీ కెమేరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ లో అధికారులు పూర్తిగా యాత్రను పర్యవేక్షించనున్నారు. బస్సు యాత్ర తరువాత ఈ నెల 25వ తేదీ నుంచి జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనన్నారు. పులివెందులలో నామినేషన్ దాఖలు చేసి ఆ వెంటనే అక్కడ జరిగే సభలో పాల్గొంటారు. మరుసటి రోజు నుంచి మే 9వ తేదీ వరకు ప్రతీ రోజు మూడు సభల్లో పాల్గొనేలా షెడ్యూల్ సిద్దం చేస్తున్నారు. జగన్ ఎన్నికల ప్రచారం పూర్తయ్యే వరకూ ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ కొనసాగించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రజలతో కలవటంతో మాత్రం ఎలాంటి మార్పు లేదని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు.

## బెయిల్ కోసం కేజ్రీవాల్ మామిడిపండ్లు తింటున్నారు

ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ పెరిగేలా మామిడి పండ్లు, స్వీట్లు తింటున్నారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలిపింది. వాటి వల్ల బ్లడ్ షుగర్ పెరిగితే బెయిల్ అడగాలనేది కేజ్రీవాల్ ప్లాన్ అని పేర్కొంది. దీంతో కేజ్రీవాల్ డైట్ ఛార్ట్ సమర్పించాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి వాదనలు శుక్రవారం వింటామని తెలిపింది. మరోవైపు ఈడీ వాదనను కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ కొట్టిపారేశారు. కాగా, ఇటీవల షుగర్ లెవెల్స్ పడిపోతున్నాయని క్రమం తప్పకుండా తనిఖీ చేసేందుకు వారానికి మూడుసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన వ్యక్తిగత వైద్యుడిని అనుమతి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఇప్పుడు కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా మామిడిపండ్లు, స్వీట్లు తింటున్నారని, చక్కెరతో కూడిన టీ తాగుతున్నారని ఈడీ గురువారం రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపింది.

## రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్‌లోని అమేథి నుంచి పోటీ చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సూచించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమయంలో 'ఇండియాటుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... అమేథి నుంచి ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. కానీ ఈ విషయం ప్రజలకు, మీడియాకు అర్థమైందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 150 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. 'మొదట లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నాను' అని అమిత్ షా సమాధానం ఇచ్చారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో అమేథిలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ 55వేల పైచిలుకు మెజార్టీతో ఓడిపోయారు. ఇప్పటికే స్మృతి ఇరానీ నామినేషన్ దాఖలు చేశారు. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమేథి నుంచి పోటీ చేయాలని బీజేపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు.

తెలంగాణ, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారు కదా

ఈవీంఎంలు సరిగ్గా ఉంటే బీజేపీ 180 సీట్ల మార్కును దాటదని ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలపై కూడా అమిత్ షా స్పందించారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు ఈవీఎంలను దుర్వినియోగం చేశారని చెప్పడం గెలిచినప్పుడు వాటిని సరిగ్గా పని చేస్తున్నాయని చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని చురక అంటించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈవీఎంల ద్వారానే గెలిచింది కదా? అని ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అమిత్ షా మండిపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మహిళలు, గ్రామస్థులు సురక్షితంగా లేరన్నారు. అందుకు సందేశ్‌ఖాలీ నిదర్శనమన్నారు. మోదీ మూడోసారి గెలిచాక రెండేళ్లలో తాము నక్సలిజాన్ని రూపుమాపుతామన్నారు.

### వైఎస్ జగన్ ఆస్తుల కేసు
## సీబీఐ కోర్టులో మరోసారి విచారణ వాయిదా

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆస్తుల కేసుల విచారణ సుదీర్ఘకాలంగా జరుగుతుండడం తెలిసిందే. నేడు నాంపల్లి సీబీఐ కోర్టులో ఈ కేసుల విచారణ చేపట్టారు. జగన్, ఇతర నిందితుల డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై విచారణను సీబీఐ న్యాయస్థానం ఈ నెల 30కి వాయిదా వేసింది. మరోవైపు, జగన్ ఆస్తుల కేసులో ట్రయల్ నత్తనడకన నడస్తుండడంపై సుప్రీంకోర్టు ఇప్పటికే సీబీఐని ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం చేయరాదని, సీఎం అన్న కారణంగానే విచారణ ఆలస్యమవుతోందన్న వాదనకు ఏం జవాబు చెబుతారని సీబీఐని నిలదీసింది. సీఎం అయితే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉంటుందా? అని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల విచారణలో ప్రశ్నించింది.

## ఓటుకు నోటు కేసు
## విచారణ మరోసారి వాయిదా



వెబ్‌డెస్క్: ఓటుకు నోటు వ్యవహారంపై సీబీఐ విచారణ చేపట్టాలన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సుప్రీంకోర్టు వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం తెలిపింది. జూలై 24న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. ఈ కేసులో చట్టానికి సంబంధించి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని.. ఆ వివరాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. రెండు వారాల్లో కేసుతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలతో కూడిన వివరాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. రెండు వారాల తర్వాత సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు వస్తున్నాయని కేసు విచారణ పూర్తిస్థాయిలో జరగటానికి అవకాశం లేదు కాబట్టి సెలవులు అనంతరం తీసుకోవాలని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర కోర్టును కోరారు.

# ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..

మొదటి పేజి తరువాయి



భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు హాజరయ్యారు. తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేసీఆర్‌కు మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు గులాబీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. భవన్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పూలమాల వేశారు. అనంతరం కేసీఆర్ గులాబీ శ్రేణులకు అభివాదం చేస్తూ భవన్‌లోకి వెళ్లారు.

### ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..
### కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

# సంకల్పం సరిపోతుందా



కొద్దిరోజుల్లో సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు దేశం సిద్ధమవుతున్న వేళ పాలక బీజేపీ తన 'సంకల్ప పత్రం'తో ముందుకొచ్చింది. అధికారంలోకి వచ్చాక రాగల అయిదేళ్ళలో తన ప్రణాళికలు ఎలా ఉంటాయో ప్రజల ముందు ఉంచింది. దశాబ్ద కాలంగా ఢిల్లీ గద్దెపై ఉంటూ, రాజకీయాల్లో తిరుగులేని ఆధిక్యాన్ని సంపాదించిన ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో సైతం అందుకు తగినట్టే సాగింది. విశేష ప్రజాకర్షక పథకాల జోలికి పోలేదు. ప్రస్తుత విధానాల కొనసాగింపునే ప్రధానంగా ఆశ్రయించింది. పార్టీ కన్నా ప్రధాన రథసారథికే అధిక ప్రాధాన్యమిస్తూ, 'మోదీ కీ గ్యారెంటీ' అంటూ ప్రచారం చేస్తోంది. ఇది మునుపెన్నడూ కాషాయపార్టీలో కనిపించని చిత్రం. ఎన్నికల్లో విజయం కోసం మోదీపై ఆ పార్టీకి ఉన్న నమ్మకానికి నిదర్శనం. ప్రచారంలో ప్రతిచోటా ప్రవచిస్తున్న 'వికసిత భారత్' స్వప్నానికి అనుసంధాయకంగా అభివృద్ధి, ప్రాథమిక వసతి కల్పన, సంక్షేమం, విద్య, పారిశ్రామిక రంగం, అంకుర వ్యవస్థ, ఉత్పాదక రంగం, రైల్వే వగైరాలకు సంబంధించి 'మోదీ గ్యారెంటీ'లను ఈ మేనిఫెస్టోలో జొప్పించడం విశేషం. వరుసగా మూడోసారి సైతం తమ పార్టీకి అధికార పగ్గాలు దక్కడం ఖాయమన్న ఆత్మవిశ్వాసంతోనో ఏమో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలను కొనసాగిస్తే చాలనే భావన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో కనిపించింది. గడచిన కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికల ముందస్తు వరాలు కురిపించకుండా ఆర్థికంగా పొదుపు మంత్రాన్ని పఠిస్తూ, పాత విధానాల కొనసాగింపునే కమలనాథులు ఆశ్రయించారు. ఇప్పుడీ సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలోనూ అదే ధోరణిని అనుసరించారు. ప్రజల నుంచి వచ్చిన దాదాపు 15 లక్షల దాకా సూచనలను పరిగణనలోకి తీసుకొని, 'వికసిత భారత్' స్వప్నానికి అనుగుణంగా ఈ మేనిఫెస్టోను రూపొందించామని బీజేపీ చెబుతోంది. మళ్ళీ అధికారంలోకి వచ్చే జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)కి దిశానిర్దేశంగా ఈ 'సంకల్ప పత్రం' పనిచేస్తుందని కమలనాథుల ఉవాచ. వచ్చే 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా, విశ్వశక్తిగా మారుస్తామనేది వారు చూపిస్తున్న సుందర స్వప్నం. మోదీ ఆదివారం విడుదల చేసిన ఈ 'సంకల్ప పత్రం' ఇప్పటికే సర్కారు అమలు చేస్తున్న ఉచిత రేషన్ పథకం, సురక్షిత మంచినీటి సరఫరా, గృహనిర్మాణం లాంటి దారిద్ర్య నిర్మూలన పథకాలను ఏకరవు పెట్టింది. గత పదేళ్ళలో 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటపడేశామనీ, సామాజిక న్యాయానికి కట్టుబడి ఇతర వెనుకబడిన వర్గాలు, గిరిజనులు, దళితులకు ప్రభుత్వంలో భాగం కల్పించామని చెప్పుకుంది. అదే సమయంలో ఈ 'సంకల్పం'లో కొన్ని వివాదాలూ ఉన్నాయి. ఈసారి ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామాలయ ప్రారంభం చేసి చూపిన బీజేపీ మూడోసారి గద్దెనె క్కితే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తేవాలని చూస్తోంది. అయితే, తెలివిగా యూసీసీ, పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), 'ఒకే దేశం - ఒకే ఎన్నిక', సార్వత్రిక ఎన్నికల జాబితా తదితర విస్తృత చర్చనీయాంశాలను తన సైద్ధాంతిక ఎంపికలుగా కాక, సుపరిపాలనకు తప్పనిసరి అన్నట్టు చిత్రిస్తూ మేనిఫెస్టోలో పెట్టింది. అదే సమయంలో 2019 మేనిఫెస్టోలో పేర్కొన్న వివాదాస్పద 'పౌరుల జాతీయ చిట్టా' అంశాన్ని ఈసారి ప్రస్తావించలేదు. వ్యవసాయ చట్టాలపై ఎదురుదెబ్బ తగిలేసరికి, ఈ తడవ వాటి ఊసెత్తకుండా జాగ్రత్తపడింది. రైతులకు గట్టి హామీలివ్వకుండా దాటేసింది. ప్రధాన ప్రత్యర్థులైన బీజేపీ, కాంగ్రెస్‌ల ఎన్నికల వాగ్దానపత్రాలను విశ్లేషకులు సహజంగానే పోల్చి చూస్తున్నారు. బీజేపీ మేనిఫెస్టో విధానాల కొనసాగింపు ధోరణిలో సాగితే, కాంగ్రెస్ మేని ఫెస్టో ప్రజాకర్షక బాటన నడిచింది. ముందుగా ప్రకటించిన కాంగ్రెస్‌ది 'న్యాయ్ (గ్యారెంటీల) పత్రం' అయితే, ఆనక వచ్చిన బీజేపీది 'సంకల్ప పత్రం'. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్‌లు అయిదు ప్రధానాంశాలుగా, 25 గ్యారెంటీలతో కాంగ్రెస్ ముందుకొచ్చింది. మహిళలు, యువతరం, అణగారిన వర్గాలు, రైతులు... ఈ నాలుగు వర్గాలూ దేశాభివృద్ధికి నాలుగు స్తంభాలని బీజేపీ సంకల్పం చెప్పుకుంది. కనీస మద్దతు ధరకు 'చట్టపరమైన గ్యారెంటీ' ఇస్తామని కాంగ్రెస్ పేర్కొంటే, బీజేపీ మాత్రం పంటలకు కనీస మద్దతు ధరల్ని 'ఎప్పటికప్పుడు' పెంచుతామన్నదే తప్ప, చట్టంగా భరోసా ఇవ్వలేదు. కులగణనకు కాంగ్రెస్ కట్టుబడితే, అలాంటి డిమాండ్లపై బీజేపీ తన అభిప్రాయం పంచుకోనే లేదు. రెండు మేనిఫెస్టోల్లో కొన్ని మంచి విషయాలూ లేకపోలేదు. రాగల అయిదేళ్ళలో వ్యవసాయ పరిశోధనలకు రెట్టింపు నిధులిస్తామన్నది కాంగ్రెస్ వాగ్దానం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద త్వరితగతిన చెల్లింపులు జరుపుతామనీ, పంట నష్టాన్ని మరింత కచ్చితంగా అంచనా వేసేలా సాంకేతికతను వినియోగిస్తామనీ బీజేపీ హామీ ఇస్తోంది. అయితే, దురదృష్టవశాత్తూ రెండు పార్టీలూ వ్యవసాయ రంగానికి సరైన దిశానిర్దేశంలో విఫలమయ్యాయి. నీరు, ఎరువులు, ఇంధనాలను తక్కువగా వినియోగిస్తూనే ఎక్కువ దిగుబడి లాంటి వాటిపై అవి దృష్టిపెట్టలేదు. ఇక, సాంస్కృతిక జాతీయవాదంతో తమిళుల్ని ఆకర్షించేలా 'తిరువళ్ళువర్ సాంస్కృతిక కేంద్రాల' ఏర్పాటు, సామా న్యుల సాధారణ రైలు ప్రయాణ కష్టాల్ని పక్కనబెట్టి ఖరీదైన 'వందేభారత్ రైళ్ళ' విస్తరణ లాంటివి బీజేపీ అనవసర ప్రాధాన్యాలే. దేశంలో ప్రస్తుత ప్రధాన సమస్యలు నిరుద్యోగం, ధరల పెరుగుదల అని సర్వేలన్నీ తేల్చినందున ఏ పార్టీ అయినా వాటిపై దృష్టి పెట్టడం ప్రయోజనం. ఆ మాటకొస్తే ఓటర్లను ఆకర్షించడమే కీలకమైన ఎన్నికల్లో, మేనిఫెస్టోలను తప్పనిసరిగా అమలు చేసి తీరాలన్న చట్టం లేని భారత్‌లో... 'సంకల్పం' శుష్కవచనమైతే నిష్ప్రయోజనం.

# యుద్ధాన్ని ఎగదోయెుద్దు!



పశ్చిమాసియా నేడు పెను యుద్ధ విపత్తు అంచున ఉందన్నది నిజం. దీనికి అగ్గి రాజేసే పని చేయొద్దని పశ్చిమ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తి చేశాయి. ఇటువంటి పైపై విజ్ఞప్తుల వల్ల ప్రయోజనం ఉండదు. దీనికి కచ్చితంగా అంగీకరించేలా యుద్ధోన్మాది నెతన్యాహు మెడలు వంచాలి. గత వారాంతంలో 300 డ్రోన్లు, క్షిపణులతో తమపై దాడి చేయడం ద్వారా ఇరాన్ కవ్వింపు చర్యకు పాల్పడిందని ఇజ్రాయిల్ నిందిస్తోంది. సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇజ్రాయిల్ కాన్సులేట్ లో ఇద్దరు జనరల్స్‌తో సహా 13 మంది సైనిక అధికారులను, దౌత్యవేత్తలను వైమానిక దాడి ద్వారా చంపేసిన తన అరాచక చర్య గురించి ఇజ్రాయిల్ మాట్లాడదు. దానిని వెనకేసుకొస్తున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలు ఆ ఊసెత్తవు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి ఇరాన్‌పై జరిగిన దాడే అవుతుంది. ఇజ్రాయిల్ సాగించిన అరాచక చర్యను మాటమాత్రంగా కూడా ఖండించని ఈ దేశాలు ఇరాన్ ప్రతీకార చర్యను మాత్రం వెంటనే ఖండించాయి. డమాస్కస్‌లో జరిగిన దాడిలో 13 మంది ఇరానీ అధికారులు మరణించారు. దౌత్య కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, విధ్వంసం కానీ చోటుచేసుకోలేదు. ఇరాన్ ఏదో అకస్మాత్తుగా తీసుకున్న చర్యకాదు ఇది. కొన్ని గంటల ముందే నోటీసు ఇచ్చింది. తన డ్రోన్లను ఇజ్రాయిల్ నిర్వీర్యం చేస్తుందని తెలుసు. ప్రతీకార చర్య తరువాత కాన్సులేట్‌పై దాడికి వన్‌టైమ్ పనిష్మెంట్ పూర్తయిందని, దీనిపై గనుక ఇజ్రాయిల్ మళ్లీ దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్‌ను ముగ్గులోకి లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి చేసింది. ఇరాన్‌ను దుష్ట రాజ్యంగా పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి నిజానికి ఈ ప్రాంతంలో దుష్ట రాజ్యం ఏదైనా ఉన్నదీ అంటే అది ఇజ్రాయిలే. ఇరాన్ డ్రోన్ దాడిని ఇజ్రాయిల్‌తోబాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ అడ్డుకున్నాయని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కెమరాన్ గొప్పగా చెప్పుకున్నారు. ఇజ్రాయిల్‌కు పలు అంచెల భద్రత కల్పిస్తున్న ఈ దేశాలు గాజాలో ప్రజలను రక్షించడానికి ఎలాంటి రక్షణ ఎందుకు కల్పించలేదు? పశ్చిమ దేశాల కపట వైఖరికి ఇదొక నిదర్శనం. లెబనాన్, సిరియా, ఇరాక్‌లపై పలుమార్లు దాడులు చేసి, ఇరాన్‌ను రెచ్చగొట్టి, మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలను పెంచడం ద్వారా అమెరికా, పశ్చిమ దేశాల నుంచి మరింత సాయం పొందడం, దేశీయంగా తన అధికారం కొనసాగించుకోవడం లక్ష్యంగా నెతన్యాహు ఎత్తులు వేస్తున్నాడు. యుద్ధం ఆగితే నెతన్యాహు నేతృత్వంలోని మితవాద సంకీర్ణాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయిలీలు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారు. అమాయకులను ఊచకోత కోయడం మినహా, బందీలందరినీ విడిపిస్తానని, హమాస్ నాయకత్వాన్ని నాశనం చేస్తానని పెట్టుకున్న యుద్ధ లక్ష్యాలేవీ నెరవేర్చలేదని, దేశాన్ని అప్రతిష్టపాల్జేస్తున్నారన్న ఆగ్రహం ఇజ్రాయిలీయుల్లో వ్యక్తమవుతోంది. రంజాన్ సందర్భంగానైనా గాజాలో కాల్పుల విరమణకు పిలుపునిస్తూ ఐరాస భద్రతా మండలి అత్యధిక మెజారిటీతో తీర్మానం చేసినప్పటికీ, ఇజ్రాయిల్ తన దాడులను తీవ్రతరం చేసింది. అమెరికా ఓటింగ్‌కు దూరం గా ఉండి, తీర్మానం ఆమోదానికి అనుమతించినా ఇజ్రాయిల్ తీరులో మార్పులేకపోవడం అమెరికా, పశ్చిమ దేశాల గుడ్డి మద్దతు ఫలితమే. నెతన్యాహు యుద్ధ నేరాలపై లాటిన్ అమెరికా దేశమైన నికరాగ్వా ఐసిసి బోనులో నిలబెట్టినా, పశ్చిమ దేశాల ఒత్తిళ్లతో శిక్షించలేని దుస్థితిలో ఉంది. దౌత్యపరంగా తటస్థం అంటూనే పెగాసస్ తదితర స్పైవేర్లతో ఇజ్రాయిల్‌తో అల్లుకున్న మితవాద బంధాన్ని మోడీ సర్కారు కొనసాగిస్తోంది. ఇంత చేస్తున్నా ఇరాన్ సంయమనం పాటిస్తూనే ఇజ్రాయిల్ నౌకలో ఉన్న భారతీయులు 17 మందిని కలుసుకోవడానికి అనుమతించింది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి వస్తున్న పాలస్తీనా అనుకూల వైఖరిని విడనాడడం ద్వారా యూదు దురహంకారానికి మద్దతు ఇవ్వడం దేశానికి ప్రమాదకరం. నౌకలో ఉన్న వారిని త్వరగా స్వదేశాలకు తరలించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అమెరికా తొత్తుగా మారకుండా స్వతంత్రవైఖరిని తీసుకోవాలి. పాలస్తీనాపై దాష్టీకానికి ఇప్పటికైనా ముగింపు పలకాలి. పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందించడం మానాలి.

# ఎన్నికల సమరం హెూరా హెూరీగా

మొదటి పేజి తరువాయి

అటు సర్వేలు ఏపీలో ఎన్నికల ఫలితాల పైన అంచనాలను వెల్లడిస్తున్నాయి. దీంతో..ఏపీలో ఎవరు గెలుస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది. మే 13న ఎన్నికలు, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఏపీ ఎన్నికల్లో గెలుపు పార్టీల అధినేతలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఈ సమయంలో మంత్రి జోగి రమేష్ కీలక వ్యాఖ్యలు చేసారు. జూన్4 తర్వాత టీడీపీ, జనసేన అడ్రస్ గల్లంతు ఖాయమని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇది ఐదు కోట్ల మంది ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఆ బలమైన రాయి కొంచెం కింద కంటికి తగిలి ఉంటే కన్ను పోయేదిన్నారు. అదే కణతకి తగిలి ఉంటే ప్రాణమే పోయేదని చెప్పుకొచ్చారు. ఎవరు దాడి చేశారు..దాడి చేసిన వారి వెనుక ఎవరున్నారు అనేది మొత్తం పోలీసుల విచారణలో బయటకు వస్తుందని వివరించారు. ముందుగానే చంద్రబాబు భుజాలు తడుముకోవడం దేనికని ప్రశ్నించారు. సిద్ధం సభలతో బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతుంటే విషనాగులు కాటువేయాలని చూస్తున్నాయని జోగి రమేష్ పేర్కొన్నారు. పేదల పక్షాన జగనన్న ఉన్నారన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మం గాక నమ్మం అని చెప్తున్నారని ఎద్దేవా చేసారు. చంద్రబాబు పెడనలో నిన్న ఇష్టారీతిన మాట్లాడారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో కుప్పంలో నువ్వు ఓడిపోయి, హైదరాబాద్ పారిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ భీమవరం, గాజువాకలు వదిలి, ఇప్పుడు పిఠాపురం ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. పిఠాపురంలో గ్లాసు పగిలిపోతే హైదారాబాద్‌లో షూటింగులు చేసుకుంటారని పేర్కొన్నారు. దమ్ముగా, ధైర్యంగా ఉన్నాం. జగనన్న సైనికుల్లా ఉన్నాం..ఆయన వెంటే నడుస్తామని జోగి రమేష్ స్పష్టం చేసారు. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్ కల్యాణ్..ఇద్దరూ ఓడిపోయి హైదరాబాద్ పారిపోబోతున్నారని జోగి రమేష్ జోస్యం చెప్పారు.

## నందిగామ శివారు అనాసాగరం నాంచారమ్మ తల్లి దేవాలయ వద్ద జాతీయ రహదారిపై వేసిన స్పీడ్ బ్రేకర్ వాహన చోదకులకు ప్రాణాంతకంగా మారుంది



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** . గతంలో ఎన్నడూ ఇక్కడ స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో యథాలాపంగా వాహనా చోదకులు స్పీడ్ బ్రేకర్ ను గమనించక జారిపోతున్నారు. ఇప్పటి వరకు ఐదు నుంచి ఆరుగురు వాహన చోదకులు జారి కింద పడినట్లు సమాచారం.అయితే స్వల్ప గాయాలతో తిరిగి లేచి వెళ్ళిపోయారు. రాత్రి పూట కావడం, ఆకస్మికంగా స్పీడ్ బ్రేకర్ వేయడం, విషయం వాహన చోదకులు కి తెలిసేటట్లు ఎలాంటి సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రాంత వాసులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్ వద్ద ఎదైనా సిగ్నల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## శ్రీరామచంద్ర కోలాట భజన బృందం అగ్రహారం గ్రామం






నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** మన కోలాటం గ్రూప్ సభ్యులందరికీ నిన్న జరిగిన శ్రీ రామ నవమి సందర్భంగా ప్రోగ్రాం లో సహకరించిన పెద్దలకు గ్రామస్తులకు ఒక గురువుగా మణికంఠ కోలాటం భజన బృందాల తరఫున ప్రత్యేకమైనటువంటి హృదయపూర్వక ధన్యవాదాలు,, ఇలాగే మన టీం మన గ్రామంలో ఉన్న అందరూ ఆనందంగా హ్యాపీగా పండుగ పర్వదినాల్లో జరిగే ఉత్సవాలు జరుపుకోవాలని అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మీ శ్రేయోభిలాషి మాస్టర్ మణికంఠ



## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పక్షాన మొదటి నామినేషన్ సెట్ దాఖలు...

### మెదక్ ఎన్నికల అధికారికి నామినేషన్ సెట్




నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మొదట మెదక్ పట్టణంలోని దత్తాత్రేయుని దేవాలయంలో పూజల అనంతరం మెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్ మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారి పక్షాన మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఆయన తరుపున మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ అధ్వర్యంలో ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు అందచేసారు. ఈ మేరకు మైనంపల్లి రోహిత్ నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ చంద్ర పాల్ తో కలిసి మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు ప్రక్రియను పూర్తి చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

### టీపీఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ.



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్ )కరపత్రాల ఆవిష్కరణ టేకులపల్లి మండల కేంద్రంలో చేయడం జరిగింది ఇందులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంతెన సంజీవరావు జిల్లా నాయకులు లక్పాతి, ఎట్టి ప్రశాంత్ మాట్లాడుతూ...దేశంలో మోడీ ప్రభుత్వం అత్యంత పాసిస్టు పాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య అంతరాలు సృష్టించింది. దేశ సంపదను అంతా కొద్దిమంది కార్పొరేట్ శక్తుల్లో కేంద్రీకరించే విధంగా మోడీ ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. మూడోసారి. అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని సైతం మారుస్తామని బాహాటంగానే బిజెపి నేతలు చెప్తున్న దుస్థితి ఉన్నది. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే పేద ప్రజల మనుగడ కష్టం, స్వేచ్ఛ వాతావరణం లేకుండా మనువాదం ముసుగులో మరింత అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు రాబోతున్నాయి. మోడీ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన బాధ్యత భారత దేశ ప్రగతిశీల శక్తులపై ఉన్నది. మోడీ ప్రభుత్వ వైఫల్యాలను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాలను, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజలను మరింతగా చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కావున తేది : 28-04-2024, ఆదివారం సమయం: మ?2గం?ల నుండి స్థలం: సుందరయ్య విజ్ఞాన కేంద్రం, భాగ్లింగంపల్లి, హైద్రాబాద్ లో మనువాద ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## నాటు సారాయి పట్టివేత

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు



ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఎన్నికల కోడ్ ని అతిక్రమిస్తూ ఎన్నికల నిబంధనలు అమలులో భాగంగా నాటు సారాయి మరియు మద్యం రవాణా ను అరికట్టే క్రమంలో భాగంగా గురువారం ఉదయం వాజెడు మండలం కిష్టాపురం గ్రామ సమీపాన జాతీయ దారి 163 పై వాహనాలు తనిఖీ చేస్తుండగా 10 లీటర్ల నాటు సారాయి ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను తీసుకొని మట్టి నాటు సారాయిని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారి మీద కేసు నమోదు చేయడం జరిగింది ఇట్టి నాటు సారాయిని చత్తీస్గడ్ రాష్ట్రం తాళ్ల గూడెం నుండి తీసుకువస్తుండగా పట్టుకోవడం జరిగింది. అలాగే వాజేడు మండలం వాజేడు కొంగాల ఏలూరు గ్రామాలకు చెందిన గతంలో గుడుంబా కేసులు నమోదు అయిన ఆరుగురు వ్యక్తులను వాజేడు తాసిల్దార్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ కానిస్టేబులు తిరుపతి, నాగరాజు, ప్రణవ్ ఉన్నారు.

# మానుకోట బాస్ ఎవరు



### ఒక్క ఛాన్స్ ప్లీజ్.. మహబూబాబాద్ పార్లమెంట్ సీటు కోసం పొలిటికల్ పార్టీ నేతల తెగ ఆరాటం..!

ఇల్లెందు **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ లోక్‌సభ స్థానంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయా పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగింది.టిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1,46,663 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి మొత్తంగా 4,62,109 ఓట్లు సాధించారు.మాలోత్ కవిత తన ప్రత్యర్థి కాంగ్రెస్ కి చెందిన పోరిక బలరామ్ నాయక్ పై విజయం సాధించారు.పోరిక బలరామ్ నాయక్కి వచ్చిన ఓట్లు 3,15,446 .మహబూబాబాద్ నియోజకవర్గం తెలంగాణలోనే ఓ కీలక నియోజకవర్గంగా ఉంది. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 69.04 % మేరా పోలింగ్ జరిగింది. ప్రస్తుతం 2024 ఈ సారి ఎన్నికలు మరింత హోరాహోరీగా జరిగే అవకాశాలున్నాయి. 2024లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మాలోత్ కవిత భారత రాష్ట్ర సమితి నుంచి మరియు ప్రొ.అజ్మీరా సీతారాం నాయక్ భారతీయ జనతా పార్టీ నుంచి బరిలో ఉన్నారు. 1957 నియోజవర్గాల పునర్విభజన ప్రకారం దీన్ని ఏర్పాటు చేశారు. ఇది ఎస్టీలకు రిజర్వ్ చేయబడిన పార్లమెంట్ నియోజకవర్గం. ఈ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలో 7 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. అవి: నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు. నర్సంపేట మినహా డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వ్ చేయబడ్డాయి.

### మహబూబాబాద్ అసలు పేరు..

మహబూబాబాద్ అసలు పేరు మానుకోట. నిజాం పాలకుడు మహబూబ్ అలీ ఖాన్ పేరు మీద దీనికి మహబూబాబాద్ పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతారు. దీని పేరు మార్చాలని బీజేపీ (తెలంగాణ) నేతలు డిమాండ్ చేస్తున్నారు. 1952-1957 తొలి లోక్‌సభ సమయంలో మహబూబాబాద్ నియోజకవర్గం ఉనికిలో లేదు. 1957లో ఈ నియోజకవర్గం ఏర్పాటు కాగా.. ఇటికల మధుసూదన్ రావు తొలి ఎంపీ. ఆయన 1957, 1962లో కాంగ్రెస్ తరపున వరుసగా ఎంపీగా గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికల వేళ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఆసక్తికర చర్చ మొదలైంది. అక్కడి నుండి బరిలోకి దిగుతున్న ఆ ముగ్గురు అభ్యర్థులు ఉద్దండులే. ఇద్దరు మాజీ ఎంపీలు కాగా ఒకరు సిట్టింగ్ ఎంపీ. పైగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ఇంతకీ ఎవరా నేతలు.? ఎవరి బలమెంతా..? బలగమెంతా..? వాచ్ దిస్ స్టోరీ. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల సందడి షురూ అయింది. కొత్త పాత నేతలు కథనరంగలోకి కాలు దువ్వుతున్నారు. ఇక ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు ఓటమిపై ఎవరి ధీమా వారిదే.. అయితే ఎన్నికల్లో కొన్ని పార్లమెంట్ స్థానాలు జనంలో ఆసక్తికర చర్చగా మారుతున్నాయి. నేతల మధ్య పోటీ రక్తి కట్టిస్తుంది. ప్రధానంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక చర్చగా మారింది. ఈ స్థానం నుండి పోటీ చేస్తున్న మూడు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు మాజీలే. కాంగ్రెస్, బిజెపి నుండి పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులు మాజీ ఎంపీలు కాగా, బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎంపీ మరోసారి బరిలోకి దిగారు. మహబూబాబాద్ లోక్ సభ ఎన్నికల్లో పోటీపడుతున్న ముగ్గురు ముఖ్యనేతల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ 2009లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి గెలిచి లోక్ సభ?లో అడుగు పెట్టారు. బీజేపీ నుండి బరిలోకి దిగుతున్న ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ 2014లో ఇదే పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో మాలోత్ కవిత మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ నియోజక వర్గం నుండి పార్లమెంట్?లో అడుగుపెట్టిన ఏకైన గిరిజన మహిళగా చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ఈ ముగ్గురు మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి మరోసారి ఎంపీగా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. బలరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాలుగోసారి ఎన్నికల బరిలో నిలుస్తుండగా, అజ్మీరా సీతారాం నాయక్ బీఆర్ఎస్?ను వీడి బీజేపీలో చేరి టికెట్ దక్కించుకొని రెండోసారి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత రెండోసారి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ముగ్గురు ఉద్ధండుల మధ్య పోటీ నేపథ్యంలో మానుకోట పార్లమెంటు స్థానంలో ఈసారి పోరు ఉత్కంఠభరితంగా సాగనుంది. బలరాం నాయక్ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి కలిసి వస్తుందని ఆశాభావంతో ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, పలుమార్లు ఓటమిపాలైన సానుభూతి కలిసి వస్తుందని భావిస్తున్నారు. ఇక వివాదరహితుడిగా పేరున్న అజ్మీర సీతారాం నాయక్ పాత పరిచయాలు, గతంలో ఎంపీగా ఉన్నసమయంలో చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్?తో ఉన్న అనుబంధం, ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా తన గెలుపుకు బాటలు వేస్తాయని ధీమాతో ఉన్నారు. సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత ఎంపీగా కాకుండా ఎమ్మెల్యే తరహాలో ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేయడం, అధికార కాంగ్రెస్?పై ప్రజల్లో భ్రమలు తొలగి తన గెలుపునకు అనుకూల అంశాలుగా మారుతాయనే ఆశా భావంతో ఉన్నారు. రాష్ట్రంలో ముగ్గురు దిగ్గజాలు పోటీ పడుతున్న మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ప్రతిష్టాత్మకంగా మారింది. జనంలో చర్చగా నిలిచింది. మరి మానుకోట పార్లమెంట్ ప్రజలు ఎవరిని రెండోసారి పార్లమెంట్?కు పంపుతారో చూడాలి.



# వనపర్తి కాంగ్రెస్ లో రగులుతున్న చేరికల లొల్లి!!

### ఎమ్మెల్యే వర్సెస్ చిన్నారెడ్డి మధ్య కొనసాగుతున్న వర్గ పోరు!! ఎమ్మెల్యే ఇంటి ముందు మాజీ సర్పంచ్ ఆత్మహత్య యత్నం !!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణలో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా గత పది సంవత్సరాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ లోనే తినడానికి తిండి లేకపోయినా ఆర్థిక ఇబ్బందులతో అష్ట కష్టాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తెలవకుండా టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో ఒకపక్క చిన్నారెడ్డి మరోపక్క ఎమ్మెల్యే మెగా రెడ్డి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకోవడం పట్ల ఇరు వర్గాల మధ్య గత కొన్ని రోజుల నుంచి బహిరంగంగా విమర్శలు ఆరోపణలు ప్రచారంలో చేసుకుంటున్నారు, వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలవకుండా గోపాల్పేట మండలం తాడిపత్రి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్ గురువారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే మెజారిటీ ఇంటి ముందు ఆత్మహత్య యత్నానికి చేసుకోవడానికి ప్రయత్నం చేశారు, ఈ సంఘటన పట్ల చిన్నారెడ్డి వర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి పై బగ్గుమంటున్నారు, 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు అధికార దాహంతో పది సంవత్సరాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను పెట్టిన ఇబ్బందులను పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసులు, దౌర్జన్యాలు అరాచకాలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల దాడులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర రక్త గాయాలకు గురైన చరిత్రను గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇది ఇలా ఉన్నప్పటికీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వనపర్తి నియోజకవర్గం లోని టీఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలను నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ వనపర్తి శాసనసభ్యులు ఒకవైపు చేరికలు మరోవైపు మాజీ మంత్రి ఇటీవల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా నియామకమైన జి ,చిన్నారెడ్డి ఒకరిని మించి మరొకరు ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీని ఇంతకాలం నమ్ముకుని జెండా భుజాన పెట్టుకొని పని చేసిన మా పరిస్థితి ఏమవుతుందని కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమంటున్నారు, చిన్నారెడ్డి వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేసుకోవడం సంచలనం లేపింది ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలవకుండా సమాచారం ఇవ్వకుండా టిఆర్ఎస్ పార్టీలో చెందిన నాయకులను ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నాడని ఆయన ఆవేదన ఆవేశం వ్యక్తం చేశారు, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మోసాలు అన్యాయాలు దౌర్జన్యాలను ఈ సందర్భంగా గణేష్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు, ఇటీవల వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి వర్గం మరోవైపు ఎమ్మెల్యే వర్గం వేరు కుంపటిగా పనిచేస్తున్నారని ఏడ మొహం పెడ మొహం లేకుండా ఒకరి కార్యక్రమాలకు మరొకరు హాజరుకాకుండా పొరుగు వ్యక్తులుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాదిరిగా అధికారపక్షంలో ఒకే పార్టీలో నాయకులుగా కొనసాగుతూ ప్రభుత్వ కార్యక్రమాలు సభలు సమావేశాలకు మాత్రం ఒకరు వచ్చిన సభకు మరొకరు రావడం లేదని విమర్శలు వస్తున్నాయి, గత అసెంబ్లీ ఎన్నికల ముందు వనపర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడ్డ మాజీ మంత్రి చిన్నారెడ్డి చివరకు తన టికెట్ త్యాగం చేస్తూ అధిష్టానం నిర్ణయించిన మెగా రెడ్డి గెలుపు కోసం చిన్నారెడ్డి బహిరంగంగా ప్రచారం చేశారు, ఆయన గెలుపు కోసం ఆయన కృషి చేశారు, ఆ తర్వాత నుంచి ఇద్దరి మధ్య సఖ్యత లేక సయోధ్యకు కుదరక చిన్నారెడ్డి తన దారి తాను చూసుకొని అధిష్టానాని ఒప్పించి మెప్పించి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా నియామకమయ్యారు ,అయినా కూడా ఇద్దరు కూడా కాంగ్రెస్ పార్టీలో ఒంటరి పోరాటమే చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అంటున్నారు, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ విషయంలో ఇద్దరి మధ్యన పోటీ పెరగడం వల్ల అప్పట్లో చిన్నారెడ్డి వర్గం చిన్నారెడ్డి కి టికెట్ ఇవ్వాలని చిన్నారెడ్డికి టికెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని,మెగా రెడ్డి వర్గం నాయకులు అధిష్టానం దృష్టికి బలంగా తీసుకోవడం నేపథ్యంలో చివరకు అధిష్టానం పెద్దమందడి మండలం మండల పరిషత్ అధ్యక్షులుగా కొనసాగుతున్న అప్పటి మాజీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మెగా రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో అవకాశం కల్పించి వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరిన మెగా రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది కాంగ్రెస్ అధిష్టానం మొత్తం మీద రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ఏ ఒక్కరిని కూడా చేర్చుకునే ప్రసక్తే లేదని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రకటించినప్పటికీ ఇతర పార్టీల నాయకుల చేరికలు ఆగడం లేదు, కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఇంతకాలం పని చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్యాయం జరుగుతే సహించేదే లేదని కార్యకర్తలకు తెలవకుండా ఏ ఒక్క పార్టీకి చెందిన ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి పదే పదే చెప్పినప్పటికీ టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తమ తమ అవసరాల కోసం పబ్బం గడుపుకోవడానికి తిరిగి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి నియోజకవర్గంలో పాటు తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నాయకులకు అవకాశం లేదని ముఖ్యమంత్రి ప్రకటన చేసినప్పటికీ కూడా నాయకులు ఇష్టారాజ్యంగా చేరికలు కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని అనేక ఆటుపోటులు ఒడిదుడుకులు, తీవ్ర రక్త గాయాలకు గురైన విషయాలను ప్రతి కార్యకర్త గుర్తుచేసుకుంటున్నారు, ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గంలో ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి, దీనికి కారణం ఇక్కడ ఎమ్మెల్యే వర్గం మాజీ మంత్రి చిన్నారెడ్డి వర్గం రెండు వర్గాల మధ్య ఆధిపత్య కోరుకున్న సాగడమే కారణమని తెలుస్తుంది, రాబోయే రాజకీయ భవిష్యత్తులో ఈ చేరికలు తమ రాజకీయ భవిష్యత్తుకు మలుపు తిప్పుతాయని బలాన్ని చేకూరుతాయని భావిస్తూ ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు, ఈ విషయం పైన రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే జోక్యం చేసుకుంటే తప్ప వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వర్గ పోరు వర్గ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తాయని పలువురు భావిస్తున్నారు, పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించవలసిన సమయంలో ఇతర పార్టీల నాయకుల చేరికల పైన ఉన్న శ్రద్ధ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం శ్రద్ధ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు, మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం లో ఎటువైపు రాజకీయ మలుపు జరుగుతుందో ఎప్పుడు ఏమి జరుగుతుందో వేచి చూడాల్సింది,







## సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు
# సత్వరమే పూర్తి చేయాలి

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతులు వినతి



ఇల్లందు **(గౌతమ్ న్యూస్ ):** సీతారామ ప్రాజెక్టు రోలు పాడ్ కి అనుసంధానం చేయాలి అని,ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి అని ,కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు పస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతులు వినతి పత్రం అందజేశారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి . సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం లేదు అని వివరించారు సత్వరమే పూర్తి చేసి సాగు నీరు అందించాలని, కామేపల్లి మండలం లో భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు అని వివరించారు, గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇల్లందు నియోజకవర్గం రోలపాడ్ ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చాలి వారు మంత్రిని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు






మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్ ):** పోలీసులు బుధవారం రాత్రి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 8 వేల నగదు, 5 సెల్ ఫోన్లు, 9 మోటార్ సైకిల్ లు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఏఎస్ఆర్ తండాలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ చిరంజీవి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 14 మందిని పట్టుకోవడానికి ప్రయత్నంచిగా 9 మంది పరారు కావడంతో మిగిత 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 8 వేల నగదు, 5 సెల్ ఫోన్లు, 9 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. పట్టుబడిన వారు : సంత లింగారెడ్డి.. జగన్నాథ లక్ష్మణ్.. కారి పెల్లి నర్సారెడ్డి.. ఏలేటి గంగారెడ్డి.. కర్రె నీలకంఠం లు ఉన్నారు. 14 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై చిరంజీవి తెలిపారు..

## 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ మోడీజీ అని అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐ.ఆర్. గంగాధర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దళిత బహుజన కోలనీలో పర్యటించారు .పది సంవత్సరాల క్రితం బిజెపి తన మేనిఫెస్టోలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానం చేసిందని అన్నారు. నేటికి 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని గంగాధర్ ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉందని,కాని వాటిగురించి మాట్లాడకుండ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్,విభజన హామీ చట్టాల అమలు వంటి హామీలు తిరుపతి వెంకన్న సాక్షిగా చెప్పారని అన్నారు.కాని ఏ ఒక్క హామీనీ బిజెపి అమలు చేయ లేదని గంగాధర్ అన్నారు.దేశ రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నాలు బిజెపి తీవ్రస్థాయిలో చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడు కోవాలని గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ప్రజా స్వామ్యానికి,రాజ్యాంగానికి విలువనిచ్చేది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని గంగాధర్ ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గంగాధర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ ప్రచారంలో అనకాపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కట్టుమూరి నూక అప్పారావు ,అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, కసింకోట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సనేడ గజ్జాలు,డిసిసి కార్యదర్శి ఎగ్గాడ భాస్కర్ రావు,దళిత నాయకులు పూజారి నర్సయ్య, భూపతి కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకుడు కొల్లి సత్యారావు,నందికి విజయ్ కుమార్ మొదలవారు పాల్గొన్నారు.

## సిద్ధం సభ మరియు నామినేషన్ ను
# విజయవంతం చేయండి
### – మలసాల భరత్ కుమార్



అనకావల్లి,**(గౌతవ్ం న్యూస్ ):** స్థానిక రింగ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయం నందు అనకాపల్లి మండల కేడర్ తో అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమావేశం నిర్వహించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20 వ తేది న తాళ్లపాలెం గ్రామ సమీపంలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ కు మరియు ఈనెల 24వ తారీఖున జరగనున్న నామినేషన్ ప్రక్రియకు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీ వైస్ చైర్మన్ బీసెట్టి సత్యవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందా, వైస్ ఎంపీపీ వీల్లారి సూర్య కుమారి శేఖర్, మండల ఉపాధ్యక్షులు నోట్ల శ్రీనివాసరావు, యువజన విభాగ కార్యదర్శి పల్లెల సాయి మరియు అనకాపల్లి మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సిగ్గు విడిచిన తెలుగుదేశం పార్టీ నేతలు....
# ఇప్పటికైనా కళ్ళు తెరవాలి....

### నందిగామలో తెలుగుదేశం పార్టీ "చేరికల" పేరుతో చిల్లర రాజకీయం చేస్తుంది...
### ఓటమి భయంతో టిడిపి నేతలు దిగజారి పోతున్నారు : ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన... 7 వ వార్డు పెద్ద ముఠా సభ్యులు... జరిగిన మోసాన్ని గ్రహించి... తిరిగి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు



...పెద్ద ముఠా సభ్యులకు కండువాలు కప్పి ఆహ్వానించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 7 వ వార్డు ఇన్ ఛార్జ్ మాడుగుల మనోహర్ ..నందిగామ తెలుగుదేశం నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు.... అతి దగ్గరలో ఉన్నాయి.... వైసీపీ నుండి వెళ్లిన ప్రతి ఒక్కరు... తిరిగి ఇక్కడికే వస్తారు : వార్డు ఇన్చార్జి మాడుగుల మనోహర్ .. నందిగామలో నిత్యం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్ళ చుట్టూ తిరుగుతూ.... మోసపూరిత మాటలు, మభ్య పెట్టే మాటలు చెబుతూ.... పార్టీలో చేరండి అంటూ... దిక్కుమాలిన రాజకీయాలు చేయడమే టిడిపి నేతల పని : వైసిపి నాయకుడు బెజవాడ రాజశేఖర్ .. పెద్ద ముఠా వారు 32 కుటుంబాలు మా కుటుంబ సభ్యులు... వారికి మోసపూరిత మాటలు చెప్పి, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ... మాట్లాడదాం రండి అని చెప్పి.. టిడిపి కండువాలు కప్పి... విష ప్రచారాలు చేసుకుంటున్నారు... మా కుటుంబ సభ్యులు తిరిగి... మా దగ్గరికి వచ్చారు.... టిడిపిలోకి వెళ్లిన ప్రతి ఒక్కరు... అక్కడ జరిగే మోసాలు తెలుసుకొని.. తిరిగి మా గూటికే వస్తారు : వైసీపీ నేత వేల్పుల రమేష్ ... ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు ...

## బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ పై సమీక్షా సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను ఆన్లైన్ ద్వారా సమర్పించే C-DAC సంస్థ అభివృద్ధి చేసిన సి-కెర్స్ పోర్టల్ లో ఫైనాన్స్ మాడ్యూల్ రూపకల్పన చేయుటకు కొరకు కావలసిన విధి విధానాలు మరియు సింగరేణి సంస్థ నుండి కావలసిన సమాచారం కోసం గురువారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సింగరేణి సంస్థ అధికారులతో సి- డాక్ (C-DAC ) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ (పా) మరియు ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్ హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం లో బొగ్గు గని కార్మికుల మరియు ఉద్యోగుల సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను త్వరగతిన సెటిల్ చేయుటకు కోల్ ఇండియా అనుబంధ సంస్థల అన్నింటిలో సి-డాక్ సంస్థ, బెంగుళూరు వారి ద్వారా అభివృద్ధి చేసిన సి-కేర్(C-DAC ) పోర్టల్ లో సింగరేణి ఉద్యోగుల జీతం నుండి రికవరీ అయిన సిఎంపిఎఫ్ మరియు పెన్షన్ పైకమును ఆన్లైన్ లో నేరుగా సిఎంపిఎఫ్ లెడ్జర్ కార్డ్ లో పోస్టింగ్ చేయటానికి వీలుగా ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన విధి విధానాలపై సుధీర్ఘముగా చర్చించారు. ఈ ఫైనాన్షియల్ మాడ్యూల్ రుపోంధించుటకు కావలసిన వివరాలను సి- డాక్ (C-DAC ) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులకు, సింగరేణి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశం అనంతరం సి-డాక్ (C-DAC ) మరియు సిఎంపిఎఫ్ ఉన్నతాధికారులు సింగరేణి సంస్థ ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకముగా కలిసి సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కారం జరుగుతున్న విధానాన్ని మరియు ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన విధివిధానాలను వివరించారు. ఈ నూతన ఫైనాన్సియల్ మాడ్యూల్ రూపకల్పన లో సింగరేణి సంస్థ నుండి కావలసిన ఎలాంటి వివరాలనైనా సింగరేణి సంస్థ అంధించగలదని సంస్థ ఛైర్మన్- మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ , ఐఆర్ఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి-డాక్ ఈడి ఎస్డి.సురర్షన్, సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి, జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్-పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(ఎఫ్-ఏ) ఎం.సుబ్బా రావు, సి-డాక్ జాయింట్ డైరక్టర్ మొహిత్ వేద్, ఎం.సిద్దార్ధ, సిఎంపిఎఫ్ఓ ఆసిస్టంట్ కమిషనర్ శ్రీమతి ఎం.కనకమ్మ, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, ఏజిఎం(పర్సనల్)బెనెడిట్ట్ నికోలస్, డిజిఎం(ఐటి) హరి శంకర్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ , ఫైనాన్స్ మేనేజర్ పి.రాజేశ్వర్, ఈఆర్పి అధికారులు వేణు గోపాల్, కే.ప్రవీణ్, వి.అనీల్ సి-కేర్స్ పోర్టల్ కొ ఆర్డినేటర్ సీతారాం, ఇతర అధికారులు, సిఎంపిఎఫ్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ సమస్యలపై చర్చించిన ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్,%ఖ% ఫిట్ కార్యదర్శి శనిగరపు కుమారస్వామి, మరియు ఐఎన్టియుసి నాయకులు, సివిల్ ఏ.జి.ఎం, రామకృష్ణ తో సివిల్ డిపార్ట్మెంట్లో ఉన్న సమస్యలపై మాట్లాడడం జరిగింది, వీ.కే-7 మైన్ మూతపడ నున్నందున మైన్ నుండి వచ్చే వాటర్ బందు కావ డంతో ధన్ భాద్ జీడి మామిడి తోటలో బోర్వెల్ వేసి అక్కడనుండి వాటర్ సప్లై చేయడం జరుగుతుంది, ఇదే విధంగా కాలనీలలో సమయానికి నీళ్ల ఇచ్చే విధంగా చూడాలని,ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల కాలనీ వాసులకు నీటి కొరత లేకుండా ఇబ్బంది కలగకుండా త్రాగునీరు ఇవ్వాల్సిందిగా కోరడమైనది, అలాగే పంపు మరియు వాల్వ్ ఆపరేటర్ గా యాక్టింగ్ చేసిన ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలని, సివిల్ ఎ.జి.యం,ను కోరడమైనది, ఎ.జి.యం, మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి లో కొత్తగా ఎన్నికైన కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఉద్యోగులు పని స్థలాల లో సేఫ్టీ తో పని చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా తెలియజేశారు, రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలపై ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, ఫిట్ కార్యదర్శులు శనగరపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి,కే. నటరాజ్, ఐ ఎన్ టి యుసి నాయకులు మంగ రమేష్, భాను కమల్,లెనిన్ బాబు, గుబ్బల భాస్కరరావు, మల్లికా ర్జునరావు, రంగినేని వెంకటేశ్వర రావు, చిట్టిబాబు, దివ్యభారతి, హరిత, రహీ మున్నీసబేగం, ఫిట్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## కొణతాల నామినేషన్ కు కార్యకర్తలు తరలిరండి
## టిడిపి మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు దేశం, జనసేన, బిజెపి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ నామినేషన్ కార్యక్రమం జరుగుతున్నదని, కావున ఈ నామినేషన్ కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గం నాయకులందరూ అధిక సంఖ్యలో జన సమీకరణ చేసి ఉదయం 9 గంటలకు రింగ్ రోడ్డు జనసేన కార్యాలయానికి చేరుకొని, అక్కడినుండి ఊరేగింపుగా చోడవరం రోడ్డులో ఉన్న ఆర్వో కార్యాలయానికి ఊరేగింపు చేరుకుంటుందని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులతోపాటు ప్రజలందరూ మద్దతు తెలియజేయాలని పీలా గోవింద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర, 83వ డివిజన్ ఇంచార్జ్ బద్దపు ప్రసాద్,పెతకంశెట్టి వెంకట్రావు, పీలా రమణారావు, కాండ్రేగుల చిన్న,మల్ల సూరిబాబు, ఆడారి జగన్నాథరావు, పొలిమేర ఆనంద్, ఎంద్రా రామకృష్ణ, రమేష్, పొలమర శెట్టి చందు, సాలపు నాయుడు, పీలా శ్రీనివాసరావు, జామి రాజు, కనకారావు, కోరుబిల్లి నాయుడు, అశోక్, జొన్నాడ సురేష్, అనకాపల్లి రాము,నంద్యాల గణేష్, ఎండపల్లి శేఖర్, కొణతాల బాల, శివశంకర్, కాండ్రేగుల రవి, అధిక స్థాయిలో ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలంలో చింతో చెలక గ్రామానికి చెందిన వ్యక్తి ప్రతి రోజు వ్యవసాయ కూలీ పనులకు పోతున్న వ్యవసాయ కూలీ వడదెబ్బ కారణంగా రెండు రోజుల క్రితం హస్పటల్లో చేరిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గురువారం టేకులపల్లి మండలం చింతో చెలక గ్రామానికి చెందిన సూర్ణపాక లక్ష్మయ్య(52) అనే వ్యవసాయ కూలీ ప్రతి రోజు పనులకు పోతున్నాడు. మంగళవారం (16వ తేదీ)న ఉదయం కూలీ పనులకు పోయి వడదెబ్బ కారణంగా సాయంత్రం 5గంటల సమయంలో మార్గం మధ్యలో పడిపోవడంతో స్థానికుల సహాయంతో కొత్తగూడెం ప్రభుత్వ హస్పటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## భద్రాచలం మహా పట్టాభిషేక మహెూత్సవ వేడుకలకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్
### గవర్నర్ కి స్వామివారి శాలువా కప్పి ఆహ్వానం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోగురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని మహా పట్టాభిషేక మహెూత్సవ వేడుకలకు భద్రాచలం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ కి స్వామి వారి శాలువా కప్పి ఆహ్వానం పలికిన సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, అనంతరం రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, దేవాలయం ఈవో రమాదేవి,ఆలయ అర్చకులు జిల్లా యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మహా పట్టాభిషేక మహెూత్సవ వేడుకలకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్
### గవర్నర్ కి స్వామివారి శాలువా కప్పి ఆహ్వానం పలికిన రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోగురువారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని మహా పట్టాభిషేక మహెూత్సవ వేడుకలకు భద్రాచలం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ కి స్వామి వారి శాలువా కప్పి ఆహ్వానం పలికిన సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, అనంతరం రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, దేవాలయం ఈవో రమాదేవి,ఆలయ అర్చకులు జిల్లా యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# బర్రె శ్రీనివాసరావు అలియాస్ జై భీమ్ శ్రీనివాస్

## తండ్రి వెంకటేశ్వర రావు , తెలుగు రాజ్యాధికార సమితి పార్టీవారు రెండు నామినేషన్ దాఖలు చేసిరు




నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** ఈరోజు అనగా ది 18-4-2024 న రిటర్నింగ్ అధికారి (83 ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం నందిగామ) మరియు రెవెన్యూ డివిజన్ అధికారి నందిగామ వారి కార్యాలయం నందు సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా రిటర్నింగ్ ఆఫీసర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ లిశ్రీ ఏ రవీంద్రరావు ఈరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం అయినది. ఈ నామినేషన్ ప్రక్రియలో మూడు నామినేషన్లు స్వీకరించి ఉన్నారు 1. బర్రె శ్రీనివాసరావు అలియాస్ జై భీమ్ శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర రావు , తెలుగు రాజ్యాధికార సమితి పార్టీవారు రెండు నామినేషన్ లో దాఖలు చేసి ఉన్నారు




# రాసే వారికి అక్షరం విలువ..

నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** రాసే వారికి అక్షరం విలువ.. సంపాదించే వారికి డబ్బు విలువ.. కష్టపడే వారికి బతుకు విలువ.. పండించే వారికి పంట విలువ.. భవిష్యత్తు మీద ఆశ ఉన్న వారికి చదువు విలువ.. లక్ష్యం ఉన్న వారికి జీవితం విలువ తెలుస్తుంది.. ఈ రోజుల్లో ఏ పని చెయ్యాలన్నా అహం అడ్డువస్తుంది, ఒక మనిషికి ఇవ్వాల్సిన సమయంలో విలువ ఇవ్వకపోతే, తరువాత ఇద్దామని అనుకున్నా వాళ్ళు తీసుకోవడానికి సిద్దంగా ఉండకపోవచ్చు.. ఎందుకంటే ఆత్మాభిమానం ఒకటి ఉంటుంది కదా.. నీకున్న విలువ ఎవరో ఇస్తేనే వచ్చేది కాదు నీలోని సుగుణాలు, మంచి వ్యక్తిత్వం, మంచినడవడిక, మంచి ఆలోచలు, వృద్ధిలోకి తెచ్చేఅలవాట్లు, జీవితం పట్ల శ్రద్ధ, నీపై నీకు నమ్మకం,నీ విలువను పెంచుతాయి.. ఎవరు విలువను ఇవ్వకపోయినా నీ పట్ల నీకు విలువ ఉంటే చాలు గౌరవంగా బ్రతకడానికి..

# నందిగామ పట్టణంలో టీడీపీలోకి పెరిగిన వలసలు

**ఇప్పటివరకు వైసీపీలో ఉన్న ప్రముఖ నేతలు ఆ పార్టీని వీడి పసుపు కండువాను కప్పుకున్నారు**





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** నందిగామ పట్టణం రెండవ వార్డులో దాసరి సత్యం, దాసరి నాగరాజు, ముంగి కృష్ణ, దాసరి గోపి, ముంగి గోపి, ముంగి వెంకన్న, దాసరి సిద్ధ, ముంగి శివ, గంధసిరి కృష్ణ, దాసరి బాలయ్య, ముంగి కృష్ణ, దాసరి గోపాల్ మరికొందరు నేతలు ఫ్యాన్ వదిలి సైకిల్ ఎక్కారు ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య పట్టణ టిడిపి నేతృత్వంలో వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తంగిరాల సౌమ్య విజయానికి మేము సైతం అన్నారు రెండో వార్డులో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు మూకుమ్మడిగా తరలివచ్చి మేము సైతం మీకు తోడుగా అంటూ తంగిరాల వెంట నడిచారు. వీరి రాకతో టీడీపీలో జోష్ పెరిగింది.


# ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషిచేయండి



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** రానున్న లోకసభ, శాసనసభ ఎన్నికలలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని,రాష్ట్రంలో టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ కోరారు. గురువారం పలువురు ప్రముఖులతో ఆయన కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి అద్భుతమైన ఆదరణ లభిస్తోందని అన్నారు. తనను,ఆయా నియోజకవర్గ శాసనసభ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవడంలో మేధావులు, ప్రముఖుల పాత్ర ఎంతో వుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో విజయాన్ని అందివ్వడం ద్వారా కేంద్ర పెద్దలతో తనకున్న పరిచయాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపించే అవకాశం కల్పించాలని,ఆ విధంగా ప్రజల ఋణం తీర్చుకుంటానని సిఎం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరావు,పరుచూరి బాస్కరావు మరియు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థితో కలిపి 5గురుకి మాత్రమే అనుమతి


## రాజకీయ సభలకు, ప్రకటనలకు అనుమతి తప్పనిసరి- అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.,



అనకాపల్లి, **(గౌతమ్ న్యూస్ ):** ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 18వ తేదీ గురువారం నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారు, పోలీసు సిబ్బందికి పలు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి. ఏ ఇద్దరు అభ్యర్థులు ఒకేరోజు ర్యాలీ కాకుండా వేరు వేరు దినాలలో మరియు వేరు వేరు సమయాలలో ర్యాలీ కి అనుమతి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించ బడదు. నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధి వరకు గరిష్టంగా అభ్యర్థికి సంబంధించిన 3 వాహనాలు మాత్రమే అనుమతించబడతాయి, అలాగే అభ్యర్థితో సహా 5 గురు వ్యక్తులను మాత్రమే ఆర్.ఓ ఆఫీస్‌లోకి అనుమతించడం జరుగుతుంది. రేపటి నుంచి స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ పనిచేయడం మొదలు పెడతాయి కనుక చెక్ పోస్ట్ ల వద్ద మరియు డైనమిక్ వెహికల్ చెకింగ్ తో మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ అక్రమ మద్యం, గంజాయి, క్యాష్ మరియు ఫ్రీ బీస్ సీజర్స్ ని మరింతగా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

# దైవ పూజలు, ప్రజా ఆశీర్వాదం తీసుకుని మాడుగుల బయలుదేరి వెళ్లి న మాజీ మంత్రి బండారు

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి కి వడ్డాది మాడుగుల అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఆయన శిబిరంలో ఆనందో త్సహాలు వెల్లి విరిసాయి. దీంతో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఆయన సతీమణి మాధవి లత, కుమారుడు బండారు.అప్పలనాయుడు సహా పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పెందుర్తి సబ్బవరం పరవాడ మండలాల, టిడిపి ముఖ్య నేతలు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరాగా, గురువారం బండారు మాడుగుల బయలుదేరి వెళ్లే ముందు దైవ పూజలు, ప్రజా ఆశీర్వాదం తీసుకొని వెళ్లారు. ముందుగా బండారు కుటుంబం సబ్బవరం మండలం పైడి వాడ అగ్రహారంలో అక్కడి టిడిపి నేత అక్కిరెడ్డి. దుర్గ నాయుడు ఆధ్వర్యంలోశ్రీ దుర్గా దేవిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సింహాచలంలోని శ్రీ నృసింహస్వామి దర్శనం చేసుకుని అక్కడ నుంచి నేరుగా సబ్బవరం వచ్చి తన రాజకీయ సుదీర్ఘ చరిత్రలో సెంటిమెంట్ గా మారిన సబ్బవరం దుర్గాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఒత్తుగా ఏర్పడిన నేపథ్యంలో కొన్నిచోట్ల అభ్యర్థుల విషయంలో ఒడిదుడుకులు ఎదురయ్యాయని, తనకు బదులుగా జనసేన అభ్యర్థిని ప్రకటించినప్పటికీ తాను పార్టీ వీడ లేదన్నారు. నేను చనిపోయే వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతాన్ని చంద్రబాబుకు చెప్పానని వివరించారు. దీంతో పునరాలోచించిన చంద్రబాబు వడ్డాది మాడుగుల అసెంబ్లీ స్థానాన్ని కొన్ని అనివార్య కారణాలవల్ల తనకు కేటాయించి పోటీ చేయమని ఆదేశించారని పేర్కొన్నారు. అంతేకాకుండా వీమాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేతలు గవిరెడ్డి రామానాయుడు, కె వీకే రాజులు తనకు టిడిపి టికెట్ ఇస్తే సహకారం అందించి గెలిపిస్తామని హామీ ఇవ్వడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. అందుకే ముందుగా తనకు రాజకీయ బిక్ష పెట్టిన పరవాడ పెందుర్తి నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు తీసుకొని మాడుగుల నియోజకవర్గం లో పాదం మోపాలని భావించానని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలనపై నమ్మకం ఉన్న మాడుగుల ప్రజలు తనను గెలిపిస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేస్తూ బండారు, అక్కడి ప్రజలతో తన చిన్నప్పటి నుంచి స్నేహితురాలు ఉన్నాయని, తన అమ్మమ్మగారి ఊరు మాడుగుల నియోజకవర్గంలో ఉందని గుర్తు చేసుకున్నారు.




**గవిరెడ్డి.రామానాయుడు వెంట రాగా**

మాడుగుల బయలుదేరిన బండారు సత్యనారాయణమూర్తికి సబ్బవరం పెందుర్తి ,పరవాడ, టిడిపి శ్రేణులు భారీ ఎత్తున వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం పార్టీ అధ్యక్షులు మిడతాడా.మహాలక్ష్మి నాయుడు, భ రణికాన .సాయినాథరావు, రోమాల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గండి దేవుడు, బుచ్చి రాజు, కోటాన అప్పారావు, అక్కిరెడ్డి .దుర్గి నాయుడు, గండి . ముత్యలనా యుడు, నారాయణబాబు, పల్ల. తా థా రావు లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ను పడగొట్టే శక్తి ఎవరికి లేదు..

## పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలపర్చాలి
## కొత్త పాత అంతా కలిసికట్టుగా పని చేయాలి
## 15ఎంపీలు గెలిపించి పార్లమెంట్ లో సత్తా చాటాలి
## త్వరలోనే ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం
## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



డోర్నకల్ /మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** మరిపెడ మున్సిపల్ కేంద్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ను పడగొట్టే శక్తి ఎవరికీ లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తిరుగులేని గెలుపు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తలు, నాయకులు ఉన్నారని, కాంగ్రెస్ అంటే ఓ నమ్మకమన్నారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ కోసం గాంధీ కుటుంబం ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడలేదని, అదే విధంగా పార్టీ గెలుపే ధ్యేయంగా అంతా కలిసి కట్టుగా పోరాడామన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్, మానుకోట ఎంపీ అభ్యర్తి పోరిక బలరాం నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి రాష్ట్రానికి అత్యంత కీలకమని, నిరంకుశత్వానికి వ్యవతిరేకంగా రాష్ట్రంలో ఏవిధంగా పోరాడి బీఆర్ఎస్ ను గద్దె దించామో, అదే విధంగా దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త 100మందితో సమానంగా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మూడో పార్టీ ప్రాబల్యం పెంచకుండా ఉంటేందుకు, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రజాదరణ ఉన్న నాయకులను పార్టీలోనికి తీసుకుంటున్నామన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు కార్యాచరణ ఉంటుందని, కొత్త పాత అంతా కలిసి క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. మానుకోటలో శుక్రవారం ఉదయం 10గంటలకు జరిగే ఎంపీ నామినేషన్ ప్రక్రియకు, సీఎం రేవంత్ రెడ్డి సభకు లక్షమంది తరలిరావాలని ఆకాంక్షించారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి సుమారు 30వేలకు పైగా హాజరు కావాలని సూచించారు. కొత్త పాత కలిసి వచ్చి ఈ ప్రాంత నాయకులను నాయకత్వాన్ని బలపర్చాలన్నారు.

### కేంద్ర మంత్రిగా ఎన్నో సేవలందించా: బలరాం నాయక్

మానుకోట జిల్లా కు కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలో ఎన్నో సేవలందించానని, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. తాను మంత్రిగా ఉన్న కాలంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉన్నానని, అంతా ఒకే కుటుంబంగా పని చేశామని గుర్తు చేశారు. మానుకోట ప్రాంతానికి రోడ్లు, వంతెనలు, మండలానికి ఒక పాఠశాల, ట్రైబల్ గురుకులాలు వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టానన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే తనను మరోమారు గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే రానున్న రోజుల్లో సబ్బండ వర్గాలకు సమన్యాయం దొరుకుతుందన్నారు.

### అసెంబ్లీ కన్నా అధిక మెజార్టీ రావాలి: ఎమ్మెల్యే

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల కన్నా అధిక మెజార్టీ రావాలని, కార్యకర్తలు పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నహాకం వంటివని, గ్రామీణ ప్రాంతాలు తండాల్లో నాయకులు కార్యకర్తలు కలిసి పని చేసి పార్లమెంట్లో మెజార్టీ వస్తుందన్నారు. తద్వారు వచ్చే లోకల్ బాడీ ఎన్నికలకు వారిని గుర్తిస్తామన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సుదూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను సైతం రప్పించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చూడాలన్నారు. అదే విధంగా శుక్రవారం మానుకోటలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని, వచ్చే సమయంలోనే కార్యకర్తలు ఎండలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సదుపాయం వాహనాల్లో సమకూర్చాలన్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నుంచి పార్టీలో చేరిన బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, కొమ్మునేని రవీందర్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, గుండగాని సుందర్, గుండగాని బాబు, సంపెట రాము, చిల్లంచర్ల షేక్ హబీబోద్దీన్, యాకుబ్ పాషా, సయ్యద్, సర్వర్, సబ్దార్, చింతగడ్డ మాజీ సర్పంచ్ తనయుడు రాజు, దండు రాములుతో పాటుగా నియోజకవర్గంలోని 500మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకుడు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, మూడు మండలాల ఇంచార్జి కాలం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, జిల్లా నాయకులు బోర గంగయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షడు అజ్మీర శ్రీను, మెరుగు సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మెంచు అశోక్, అంబటి వీరభద్రం, దస్రు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిధిగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు





బయ్యారం, **(గౌతమ్ న్యూస్ ):** ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై గార్ల,బయ్యారం మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు విచ్చేశారు,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తో పాటు ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బయ్యారం మండల అధ్యక్షులు ముసలయ్య,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్య రవి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,మోహన్ జి భూక్య, ప్రవీణ్ నాయక్,చాపల శ్రీనివాస్.గోపాల్ నాయక్.సాగర్లమూడి భాస్కర్.చల్ల సురేష్. వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు అందరు బలరాం నాయక్ గెలుపుకై కృషి చెయ్యాలన్నారు,ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా సక్సస్ చేసిన మూల మధుకర్ రెడ్డి నీ మంత్రి తుమ్మల అభినందిచారు.

# అంకమ్మ తల్లి తిరునాళ్ళ గోడ పత్రికలను ఆవిష్కరించిన

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్: రాధాకృష్ణ







అన్నపురెడ్డిపల్లి**(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండలంలో గల అంకమ్మ తల్లి తిరుణాల గోడ పత్రికలను ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను ఆలయ అభివృద్ధి ప్రదాత, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు భద్రాచలంలోని ఐటిసి అతిథి గృహంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అంకమ్మ తల్లి తిరునాళ్లకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆహ్వాన గోడ పత్రికను ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేచ్చేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ ఈనెల 18 అర్ధరాత్రి నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని, ఆలయ సందర్శానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాముఖ్యతను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ హనుమంతరావు, రాష్ట్ర గవర్నర్ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్త దైవజ్ఞ శర్మ, భద్రాచలం రామాలయం కార్య నిర్వహణ అధికారి రమాదేవి ఉన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు ..

### ఉమాకాంత ద్రుపాటీ...!!



మహబూబాబాద్ బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 16- మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అభ్యర్థుల, ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ద్రుపాటీ జిల్లాకు చేరుకున్నారు. గురువారం పట్టణంలోని ఆర్.అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ద్రుపాటీ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష ....!!

### జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. కళావతి భాయ్ .....







మహబూబాబాద్ బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** రాష్ట్ర కుటుంబ సంక్షేమ. శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు , ప్రోగ్రాం ఆఫీసర్స్ తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని,రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని, టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని ఈ వేసవి కాలంలో ఓ ఆర్ ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, బయట పనులకు వెళ్లేవారు ఉదయం 10 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే పనులను చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ ఎం ఎం హెచ్ వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, పి హెచ్ ఎన్ కావేటి మంగమ్మ, డిపిఓఎన్హెచ్ఎం రుక్మొద్దీన్, వసంత తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కి వినతి పత్రం ఇచ్చిన

### జిల్లా పద్మశాలి సంఘం నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డిని, ప్రస్తుత ఎన్నికల బరిలో పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ని సంఘం ఆధ్వర్యంలో కలిసి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఎన్నిసార్లు అడిగినప్పటికీ పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల లోపుల్నే ఎవరు అడగకుండా పద్మశాలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి సంఘానికి, చేనేత కార్మికుల బతుకులు బాగు చేయడం కోసం ప్రత్యేక పద్మశాలి సంఘ కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు మానుకోట జిల్లా పద్మశాలి సంఘం తరఫున పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా పద్మశాలీల ఆధ్వర్యంలో త్వరలో ఒక అభినందన సభ సుమారు 15 వేల మందితో ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తామని సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ వస్తున్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కలిసి పద్మశాలీల కోసం ఒక టెక్స్టైల్ పార్కు 200 ఎకరాల స్థలంలో నిర్మించాల్సిందిగా కోరుటకై పద్మశాలీలకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందిఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పద్మశాలీలందరూ కూడా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 1,00,000 (లక్షమంది పద్మశాలీలు) మంది ఏకతాటిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తామని వారికి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల నారాయణ, పట్టాభి లక్ష్మయ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్, గౌరవ సలహాదారుడు దొంతు నరేష్, గౌరవ అధ్యక్షుడు కస్తూరి శ్రావణ్, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, దాసరి శ్రీనివాస్, వివిధ మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి ,కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు!!







నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మొదటిరోజు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు, నాగర్ కర్నూల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ నుంచి పోతుగంటి భరత్ నామినేషన్ పత్రాన్ని పోతుగంటి భరత్ కుమార్ తోపాటు మాజీ ఎంపీ పోతుగంటి రాములు దాఖలు చేయగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలో దిగుతున్న మాజీ పార్లమెంటు సభ్యులు పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి తన నామినేషన్ దాఖలు పత్రాలను సమర్పించారు, మొదటి రోజు నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థులుగా బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి నుంచి కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఏ సుధాకర్ రావు, జక్కా రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# ఏప్రిల్ 24 న శ్రీ గురు పీఠం గూడూరు బాలాలయం లో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ

ముఖ్య అతిథి శ్రీ అవదూతగిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతులు బంతిపూలు

శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్,హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్






నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ శ్రీ గురు పీఠం సర్వాధికార ట్రస్ట్ సభ్యులు నిర్ణయించిన విధంగా ఈనెల 24వ తేదీ రోజున గూడూరు గ్రామం లోని శ్రీ గురు పీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట చేయబడుతుంది. శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను ఉదయం ఐదు గంటలకు గూడూరు గ్రామంలో నగర సంకీర్తన ప్రారంభించి 6 గంటలకు శ్రీ గురు పీఠం ప్రాంగణంలోని బాలాలయంకు కు చేర్చబడుతుంది. ఈ పరమ పవిత్రమైన కార్యక్రమానికి దత్త స్వరూపులు శ్రీ అవధూత గిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ గారిని ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు గారి ఆధ్వర్యంలో శ్రీ సాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. శ్రీ దత్తాత్రే మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం తర్వాత అభిషేక అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో మరియు త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్ర హోమము లతో హవనం నిర్వహించబడుతుంది. తదుపరి శ్రీ గురు హారతితో సహా శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుంది. భక్తులందరికీ ప్రసాద వితరణ శ్రీ షిరిడి సాయిబాబా విభూతి వితరణ మరియు అన్న ప్రసాద్ అన్న ప్రసాద్ వితరణ ఉంటుంది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ గారి కరకములచే నిర్వహించిన శిలాన్యాస చిత్రమాలికలు వార్తలతో కూడిన శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ ఉంటుంది. మరియు భవిష్యత్తులో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతసం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి భక్తులందరినీ సమిష్టిగా దేవాలయ నిర్మాణంలో పాల్గొనడానికి వీలుగా కొన్ని కార్యక్రమాలను ప్రకటించబడతాయి కావున శివంపేట మండలంలోని భక్తులందరూ విచ్చేసి శ్రీ గురుదేవుల ఆశీస్సులు పొందగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానిస్తుంది.

# రైతుబంధు రాక రైతు విలవిల!!

## మాట తప్పిన ప్రభుత్వం !!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** ఏ పార్టీ చూసినా అంతే టిఆర్ఎస్ కాంగ్రెస్ దొందు దొందే అంటున్నారు రైతులు ఏదోరకంగా ప్రజలను మభ్యపెట్టి మాటలు మాయ మాటలు చెప్పడం అధికారంలోకి రావడం ఆ తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం మళ్లీ వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి ఓట్లతోనా బుద్ధి చెప్పించుకోవడం రాజకీయ పార్టీల నాయకులకు అలవాటుగా మారింది, టిఆర్ఎస్ ప్రభుత్వానికి గద్దె దింపి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్ట కట్టారు, ఎన్నికల ముందు ఊహించని విధంగా అందరు ఆశ్చర్యపడే విధంగా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని మాటలు చెప్పడానికి మాత్రమే సమయం కేటాయిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9వ తారీకు రోజు ఎకరాకు 7500 రైతు భరోసా కింద జమ చేస్తామని చెప్పి ఆ తర్వాత మాట తప్పిన ముఖ్యమంత్రి చివరకు పాత పద్ధతిలో రైతుబంధు పథకం పేరుతోనా ఎకరాకు 5000 రూపాయలు మాత్రమే వేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు నాలుగు ఎకరాల రైతులకు కూడా రైతు బంధు నిధులు విడుదల చేయలేదని విమర్శలు వస్తున్నాయి, నిధుల కొరత పేరు చెప్పి సంక్షేమ



పథకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించడానికి మాత్రమే ముఖ్యమంత్రి పని చేస్తున్నాడని రైతు సంక్షేమం రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే పేరుతోనా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రజలను మాయమాటలతో నట్టేట ముంచుతుందని పలువురు విమర్శిస్తున్నారు, కేవలం మహాలక్ష్మి పథకం పేరుతో నా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి మిగతా పథకాలను పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అమలు చేయలేకపోతున్నామని చెప్పిన కాంగ్రెస్ రైతుబంధు నిధులు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో 7500 కోట్ల రూపాయల నిధులు ఇక్కడ పోయాయని అట్టి నిధుల వివరాలు ప్రజలకు తెలియజేయాలని బైబిల్ డిమాండ్ చేస్తున్నారు, అప్పటి మాది ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు నిధులు విడుదల కోసం నిధులను సిద్ధంగా ఖజానాలో వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆ నిధులను ఎక్కడ దారి మళ్లించిందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఇప్పటికే రైతులు ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్న సంగతి ప్రభుత్వం గమనించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, కేవలం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్ప ఇచ్చిన ఆరు గ్యారెంటీ గల పథకం తో పాటు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం రాకుంటే ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు కాదన్న సంగతి. ఈ ప్రభుత్వం చెపుతున్న మాటల ప్రకారం స్పష్టంగా అర్థమవుతుందని పలువురు అంటున్నారు, ఆగస్టు 15 తారీకు లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన విషయం అందరికీ తెలుసు కానీ ఇప్పటికే రైతుబంధు నిధులను విడుదల చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీని చెప్పిన గడువులోపు మాఫీ చేస్తుందన్న నమ్మకం రైతులలో కలగడం లేదు, ఇందుకు ప్రధాన కారణం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం 2 లక్షల రూపాయల రుణమాఫీపై పెట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కూడా ఈ హామీలకు గ్యారెంటీ ఇచ్చిన సంగతి తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు నిష్టంగా గమనిస్తున్నారు, ప్రజలకు ఏదో మాయమాటలు చెప్పినంత మాత్రాన తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా కొంత సమయం ఇవ్వడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు, మరో నాలుగు నెలల లోపు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పరిస్థితి ఈ రాష్ట్రంలో అధ్వానంగా తయారు కావడం ఖాయం, ఇప్పటివరకు 92 శాతం రైతు పందు డబ్బులు జమ చేసినట్టు చెప్పిన రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని తప్పుడు మాయ మాటలు చెప్పి మోసం చేసిన మంత్రులు ఎమ్మెల్యేలు రైతుబంధు నిధులు ఎన్ని ఎకరాల వరకు ఎంత మంది రైతులకు ఎన్ని కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన సంగతి బహిర్గత చేయాలని రైతు డిమాండ్ చేస్తున్నారు, వాస్తవాలను కప్పిపుచ్చి అబద్దాలను చెప్పడం మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతాంగం హెచ్చరిస్తుంది, యాసంగి సీజన్ పూర్తిగా ముగిసినప్పటికీ యాసంగి సీజన్లో పండించిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోతుందని ప్రతి క్వింటాల మీద 500 బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఘోరంగా విఫలమైన విమర్శలు వస్తున్నాయి, పై విషయాలపైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ముఖ్యంగా రైతుబంధు నిధులు తప్పుడు లెక్కలు చెప్పకుండా ప్రజల ముందు పెట్టాలని ఇప్పటివరకు నాలుగు ఎకరాల వరకు కూడా సరిగ్గా రైతుబంధు నిధులు జమ చేయలేని ప్రభుత్వం పూర్తిగా జమ చేసినట్లు మరోసారి 92 శాతం వరకు జమ చేసినట్లు ఊట పూటకు ఒక మాట మాట్లాడడం మానుకోవాలని రైతులు కోరుతున్నారు, రైతుబంధు తో పాటు పార్లమెంటు ఎన్నికల తర్వాత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద 5 లక్షల రూపాయల సహాయం 2 లక్షల రూపాయల రుణమాఫీ రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఆరు గ్యారెంటీల పథకం అమలు అవుతుందా లేదా ప్రజలు తొందరలోనే తెలుసుకోబోతున్నారు, అప్పుడైనా వాస్తవాలు బయటపడక తప్పదని నిజం నిలకడ మీద తెలుస్తుందని ప్రజలు అంటున్నారు,

# నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో

## మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించిన పరికిపండ్ల అశోక్, ఇస్లావత్ సుమన్




మహబూబాబాద్ / కేసముద్రం **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం విలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ, మరియు కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ ఎక్సమ్ అవగాహనా సదస్సు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన, డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎఫ్. హెచ్.సి ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్ అధ్యర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య మరియు జీవితంలో పెట్టుకోవల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా ఆదర్శంగా మలుచుకోవచ్చు. ఉపాధ్యాయుల మరియు తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండ విని పాటించాలి. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయి. అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభావాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి విలవుతుందని తెలిపారు. అలాగే ఐఐటీ, జెఇఇ, జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షల అవగాహన కల్పించారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగ ఉంటుంది. ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 కి సంప్రదించవచ్చు అని తెలియజేసారు. నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఫౌండేషన్ ముఖ్య సభ్యులు అయిన డాక్టర్ అశోక్ పరికిపండ్ల, ముడావత్ మోహన్ తమ స్కూల్ మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా విడతల వారీగా ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి తెలియజేసారు. ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కృషి పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్ సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్ ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాంకి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఇస్లావత్ సుమన్, డాక్టర్ అశోక్ పరికిపండ్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ 9వ వార్డ్ లో డాక్టర్ రామచంద్రు నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు




మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచందర్ నాయక్ సమక్షంలో మరిపెడ మున్సిపాలిటీ 9 వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి గార్లతో పాటు 9 వార్డ్ కు సంభందించిన నాయకులు యువకులు కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు చూసి తాము తమతో పాటు మా వార్డ్ ప్రజలు ఆకర్షితులమై గౌరవ శాసన సభ్యులు డాక్టర్ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో మా వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మేము మా వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి ,కాలం రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ , షేక్ అఫ్జల్ , ఎండీ అజీజ్ పాషా, మెన్చు అశోక్ కుమార్, వార్డ్ ఇన్చార్జి కారంపూడి ఉపేందర్,గంధసిరి సోమయ్య,దుగుంట్ల వెంకన్న,కారంపూడి వీరన్న,దేవరశెట్టి కృష్ణమూర్తి,దేవరశెట్టి లక్ష్మినారాయణ, షేక్ యాకూబ్ పాషా, పాషా, షేక్ షబ్బీర్,పులుసు ఉపేందర్, షేక్ మైనా,గుగులోత్ వెంకన్న,కొండ కృష్ణ,పంతంగి వెంకన్న,కమలాకర్, షేక్ చాంద్ పాషా,వీరన్న బొజ్జ, లక్ష్మణ్ గూగులోత్,తదితరులు పాల్గొన్నారు ....

# బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు...

మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు....

మెదక్ కలెక్టరేట్ లో మొదటి నామినేషన్ దాఖలు...




మెదక్,**(గౌతమ్ న్యూస్ ):** బలానికి మధ్య జరుగుతున్న పోరాటం అని,ఇందులో జనబలమే విజయం సాధిస్తుందని బీజేపీ,మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు.గురువారం మెదక్ కలెక్టరేట్ లో ఆయన బీజేపీ తరఫున తన నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ బాలరాముడి ఆశీర్వాదం కోరుతూ పాదాల వద్ద.నామినేషన్ పత్రాలు ఉంచి ఎన్నికల యుద్ధంలోకి.దిగుతున్నట్టు తెలిపారు. రెండు దశాబ్దాలుగా.జిల్లాలో పోరాటం చేస్తున్నానని, జిల్లా ప్రజలక సేవ చేసే అదృష్టం అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. కొన్ని స్వార్థ శక్తులు అధికార బలంతో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. నోట్ల కట్టలు పంచి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని, నరేంద్ర మోడీ కి జన బలం ఉందని, మూడవసారి ప్రధాని గా గెలిచి మరింత అభివృద్ధి దిశగా దేశాన్ని తీసుకువెళ్తారని తెలిపారు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న తనను గెలిపిస్తే వారి గొంతుకగా నిలుస్తానని, ఈసారి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఆయన వెంట బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, గోదావరి అంజి రెడ్డి, సంగమేశ్వర్, బస్వ లక్ష్మీనారాయణ, మోహన్ రెడ్డి, పంజా విజయ్, ఎక్కాల దేవి మధు, తదితరులు ఉన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుని మృతి పట్ల సంతాపం



తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా నాగారం మండలం శాంతినగర్ గ్రామంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ తండ్రి మరణించగా వారి మృత దేహానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఈ కార్యక్రమం లో నాగారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పొదిల రమేష్ కూరం వెంకన్న కుంట్లపెల్లి సుధాకర్ షేక్ నాగుల్ మీరా ఎస్ కే సైదులు శ్రీను తీగుళ్ల యాదగిరి బాలస్వామి గ్రామ శాఖ అధ్యక్షులు హుస్సేన్ షేక్ జానీపాషా తదితరులు పాల్గొన్నారు..

# మెడికల్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం



విజయవాడ**(గౌతమ్ న్యూస్ ):** విజయవాడ బందర్ రోడ్‌లోని కేడీసీసీ బ్యాంక్ సమీపంలో గల మెడికల్ గోడౌన్‌లోఈరోజుభారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన సిబ్బంది ప్రాణ భయంతో పరుగులు తీశారు.భారీగా పొగ కమ్మేయటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారమి చ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకు న్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో
# 297వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్ ) : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మొగిలిచర్ల గ్రామం , గీసుకొండ మండలం , వరంగల్ జిల్లా జిల్లాకు చెందిన పోతరాజు అశోక్ - మౌనిక దంపతుల కుమారుడు పోతరాజు మహిత్ పుట్టిన రోజు సందర్భంగా పోతరాజు అశోక్ - మౌనిక దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 297వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతరాజు అశోక్ - మౌనిక , పోతరాజు మహిత్ , పోతరాజు మనిదీప్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు 20 తారీకున నామినేషన్....

శనివారం మెదక్ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక...

కొల్చారం మండలం నుంచి కార్యకర్తలు తరలి రావాలి...

కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగూలురి మల్లేశం గౌడ్...



మెదక్,**(గౌతమ్ న్యూస్ ):** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీల మధు ముదిరాజ్ శనివారం రోజు ఉదయం 9 గంటలకు మెదక్ కలెక్టరేట్లో నామినేషన్ వేసే సందర్భంగా ప్రియతమ నాయకుడు, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా కొల్చారం మండలం నుండి ప్రతి బూతు నుండి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ప్రతి గ్రామ అధ్యక్షుని మండల పార్టీ నాయకులు తరలి రావాలని మల్లేష్ గౌడ్ తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి హోదాలో మన మెదక్ వస్తున్న రేవంత్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలకడానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. అట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి నేటి రోజున మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులకు ముఖ్య నాయకులకు అందరికీ దిశనిర్దేశం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తన భుజస్కంధాలపై వేసుకుని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మల్లేశం గౌడ్ తెలిపారు. ప్రతి కార్యకర్తకి నాయకులకు, మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు వైస్ ఎంపీపీ లు, మండల పార్టీ నాయకులకి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకు లు, మండల ఎన్.ఎస్ యు ఐ నాయకులకి అనుబంధ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కూడా మీ మీ గ్రామాలలో నేటినుండి రేపటి ప్రోగ్రాం గురించి చెప్పుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మూడు కార్యక్రమాలు ఉన్నందున మెదక్ శనివారం ఉదయం వస్తున్నందున 9 గంటలకు మనమందరం రాంపూర్ కిష్టాపూర్ మధ్యన ఎల్లమ్మ టెంపుల్ వద్ద కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులం కార్యకర్తల అందరం ర్యాలీగా బయలుదేరి మెదక్ రామదాసు చౌరస్తా కు చేరుకోవాలని కొల్చారం మండల కార్యకర్తలకు మల్లేశం గౌడ్ సూచించారు .

# బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ నేడు

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జీ ర్యాలీని జయప్రదం చేయండి

బీజేపీ నేతల పిలుపు




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అయన అన్నారు. పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బొల్ల బిక్షపతి పాల్గొన్నారు.

# పోరు గడ్డలో సిపిఎం గెలుపు ఖాయం...

జహంగీర్ ను గెలిపించండి.




తిరుమలగిరి**(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా తెలంగాణరైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారసుడైన సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులైన రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, తొట్ల మల్సూర్, బొడ్డు గంగులు, పోరెల్ల దాసు, ఏశ బోయిన ఎల్లప్ప వారసుడుగా పోరాటాల పురిటి గడ్డైన ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా సిపిఎం పార్టీకి చెందిన ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని అన్నారు.త్యాగాలకు పునీతమైన తుంగతుర్తి నియోజకవర్గంలోఅధిక మెజార్టీని తీసుకురావాలని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని దేశంలో సిపిఎంను గెలిపించాలని ప్రజలను కోరినారు.బోనగిరి పార్లమెంటు పోటీ చేసిన కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని వారు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలుచేయలేదని ఆరోపించారు. ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీగా అనేక ఉద్యమాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధితో పాటు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు.సాగు, తాగునీరు, విద్య,వైద్య,ఉపాధి,మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.ఈ విలేకరులసమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, కోట గోపి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,కొప్పుల రజిత,సిపిఎం తిరుమలగిరి అర్వపల్లి మండల కార్యదర్శి లు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వజ్జా శ్రీనివాస్, నాయకులు కడారి లింగయ్య,వనం సోమయ్య,దేవరకొండ యాదగిరి పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ టెన్షన్.. టెన్షన్..

మావోయిస్టు అడ్డా లను చుట్టుముట్టిన పోలీసులు



చత్తీస్ ఘడ్ **(గౌతమ్ న్యూస్ ):** భారీ ఎన్‌కౌంటర్ తర్వాత ఛత్తీస్‌గఢ్ బస్తర్ అడవుల్లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. టెన్షన్ సిచ్యువే షన్స్ కంటిన్యూ అవుతు న్నాయి. టెన్షన్..టెన్షన్..ఏ క్షణంలో ఏం జరుగుతుం దోనన్న ఆందోళన కొనసాగుతోంది. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా భద్రతాబలగాల కూంబింగ్ కొనసాగుతోంది. బస్తర్ అడవులను జల్లడ పడు తున్నాయి భద్రతాబల గాలు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 29మంది నక్సలైట్ల డెడ్‌బాడీలకు కాంకేర్‌లో పోస్ట్‌మార్టం నిర్వహించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 70మందికిపైగా నక్సల్స్ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు పోలీసులు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### 4 గంటలు హోరాహోరీగా కాల్పులు..

డీఆర్జీ, బీఎస్‌ఎఫ్ జవాన్లు కలసి ఈ ఆపరేషన్ చేసినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. భద్రతాబలగాలు నక్సల్స్‌ను చుట్టుముట్టగానే ఎదురుకా ల్పులు జరిగాయని.. నాలుగు గంటల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగినట్లు చెప్పారు. ఘటనా స్థలంలో ఏడు ఏకే 47లు, మూడు %వీ+%లు, మూడు ఎస్-ఎల్ఆర్ రైఫిళ్లు, రెండు పిస్టల్స్, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, రెండు 303 రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ సమయంలో ఘటనాస్థలంలో పలువురు మావోయిస్ట్ అగ్రనేతలు ఉన్నట్లు ఉన్నట్లు తెలు స్తోంది. మృతుల్లో మావోయి స్ట్ నార్త్ బస్తర్ డివిజన్‌కు చెందిన డివిజనల్ కమిటీ సభ్యులు శంకర్, లలిత ఉన్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఆయన తలపై 25లక్షల రివార్డ్..

ఎన్‌కౌంటర్‌లో ఏపీకి చెందిన అగ్రనేత సుగులూరి చిన్నన్న అలియాస్ శంకర్‌రావు ఉన్నారు. ఆయనపై 25 లక్షల రివార్డు ఉంది. ఇద్దరు తెలంగాణ వాసులను కూడా గుర్తించారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావుతో పాటు ఆయన భార్య, ఆదిలాబాద్ జిల్లా హత్నూర్‌కు చెందిన దాస ర్వర్ సుమన అలియాస్ రజిత కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది.

### సమాచారం ఇస్తే 5లక్షల నగదు, ఉద్యోగం..

లోక్‌సభ ఎన్నికల వేళ జరిగిన బస్తర్ ఎన్‌కౌంటర్ సంచలనం సృష్టిస్తోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతాబలగాలు ఆపరేషన్ బస్తర్‌ను కంటిన్యూ చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టుల సమాచారం అందించినవారికి 5లక్షల నగదు, ఉద్యోగం ఇస్తామంటూ ప్రకటించారు ఛత్తీస్‌గఢ్ పోలీసులు.

# ఆమె విధిని జయించింది....



విజయవాడ (గౌతమ్ న్యూస్ ): ఆమె విధిని జయించింది. కాలం కాళ్లు కదలలేని స్థితిలో పడేస్తే.. ఆమె సంకల్పం ఆమెను ఉన్నత స్థాయిలో నిలబెట్టింది. ప్రతిష్ఠాత్మక ఐఐటీలో ఇంజనీరింగ్ సీటు సాధించినప్పటికీ అనుకోకుండా వచ్చిన పెరాలసిస్ ఆమెను ఇంటికే పరిమితం చేసింది. అయినప్పటికీ నిరాశ చెందక.. చదువుపై ఆసక్తిని చంపుకోలేక.. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురించి ముందుకు సాగింది. సివిల్స్ ఫలితాల్లో 887వ ర్యాంకు సాధించింది. ఆమె వైజాగ్‌కు చెందిన వేములపాటి హనిత. విశాఖపట్నం జిల్లాకు చెందిన హనిత చిన్నప్పటి నుంచి చదువుల్లో చాలా చురుకు. ఇంటర్మీడియట్ వరకు వైజాగ్‌లోనే చదివింది. 2012లో జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ రాసి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించింది. అంతా సాఫీగా సాగిపోతుందని అనుకుంటున్న సమయంలో అనుకోని ఓ కుదుపు. అకస్మాత్తుగా పెరాలసిస్ స్ట్రోక్ రావడంతో రెండు కాళ్లు పడిపోయాయి. వీల్ ఛైర్‌కే పరిమితమైంది. దీంతో ప్రతిష్ఠాత్మక ఐఐటీలో సీటు వచ్చినప్పటికీ.. ఇంజనీరింగ్ విద్యను వదులుకోవాల్సి వచ్చింది. ఇంటికే పరిమితమైనప్పటికీ హనిత చదువును మాత్రం విడిచిపెట్టలేదు. తన తల్లిదండ్రుల సహకారంతో దూర విద్యలో డిగ్రీని పూర్తి చేసింది. డిగ్రీ తర్వాత అక్కడితోనే తన జీవితం అయిపోకూడదని భావించిన హనిత.. సివిల్స్‌పై ఫోకస్ చేసింది. 2019 నుంచి యూపీఎస్సీ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ కావడం మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ఆలిండియా 887వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా హనిత మాట్లాడుతూ.. సివిల్స్‌లో ర్యాంకు సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని తెలిపింది. తనలాంటి ఫిజికల్లీ ఛాలెంజ్ వాళ్లు ఎక్కడా కుంగిపోకుండా.. ధైర్యంతో ముందుకెళ్తే ఇలాంటి విజయాలు ఎన్నో సాధించవచ్చని పేర్కొంది.

# బిజెపి పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే



హైదరాబాద్ , (గౌతమ్ న్యూస్ ) : హైదరాబాద్ ఉప్పల్ లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఈరోజు బీజేపీ పార్టీలో చేరారు.. ఈ మేరకు పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు లేఖను పంపించారు. తనమీద ఎలాంటి మచ్చ లేకున్నా తనకు కాకుండా రాగిడి లక్ష్మారెడ్డకి టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేను చేశారని లేఖలో పేర్కొన్నారు. టికెట్ ఇచ్చేముందు తనకు మాటమాత్రమైనా చెప్ప లేదని అన్నారు. ఇక తాను బీజేపీలో చేరి ఈటెల రాజేందర్ కు మద్దతు ఇస్తానని తేల్చి చెప్పారు.

# దాసరి రాజిరెడ్డి ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం





నర్సంపేట టౌన్ (గౌతమ్ న్యూస్ ): నర్సంపేట పట్టణంలో దాసరి సాంబారెడ్డి బి.ఎ. స్మారకార్థం దాసరి రాజిరెడ్డి డి. ఆర్. ఆర్. ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ దాసరిపల్లి వారి ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రదేశాలలో ఏర్పాటుచేసిన ఆరు చలివేంద్రాలను డాక్టర్ గోపాల్, డాక్టర్ మనోజ్ లాల్ ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని ముఖ్యమైన కూడలిల యందు చలివేంద్రాలను ఏర్పాటు చేసినందుకు గాను చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని బస్ స్టాండ్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, మాదన్నపేట రోడ్డు ఆటో స్టాండ్ వద్ద, వ్యవసాయ మార్కెట్, అంగడి సెంటర్ పాకాల సెంటర్ నందు ఆరు చలివేంద్రాలను ప్రారంభించారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆర్టీసీ సిబ్బంది సాంబయ్య, వెంకటేశ్వర్లు, చారిటబుల్ సిబ్బంది మేకల రాజేందర్, పస్తం రాము, తెప్ప రమేష్, మేకల మహేష్, కట్ల శ్యాము, పొన్నం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం

## మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జిగా తిప్పర్తి శ్రీధర్



మహబూబాబాద్ ,(గౌతమ్ న్యూస్ ) : మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్సి విభాగం ఇంచార్జిగా మహబూబాబాద్ పట్టణంలోని గుమ్ముడూర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు తిప్పర్తి శ్రీధర్ నియమితులయ్యారు ఈయన గత పదిహేను సంవత్సరాల నుండి వివిధ పదవులలో క్రియాశీలక క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తూ అలాగే ప్రస్తుత పదవిలో టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీలో కష్టపడుతు పనిచేస్తున్న నాయకున్నీ కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పార్లమెంటు ఇంచార్జి గా తిప్పర్తి శ్రీధర్ ను ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ నగరి గారి ప్రీతం నియమక పత్రాన్ని ఉత్తర్వులు జారీ చేశారు ఈ నియమకాన్ని అందిన తక్షణమే అమల్లోకి వస్తుందని పార్లమెంటులో అన్ని నియోజకవర్గల శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సాగాలని ఆదేశించారు ఈ సందర్బంగా తిప్పర్తి శ్రీధర్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర చైర్మన్ నగరి గారి ప్రీతం,ముఖ్యమంత్రి సలహాదారులు వెం నరేందర్ రెడ్డి,మంత్రి వర్యులు సీతక్క ,మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్,డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాం చంద్రు నాయక్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ మరియు పార్లమెంట్ పరిధిలోని శాసన సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇట్లు ....తిప్పర్తి శ్రీధర్ మొబైల్ :9492910830.

# టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన బర్ల సాయన్న



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్ ): ఈరోజు లిమ్రా ఫంక్షన్ హాల్లో బర్ల సాయన్న మరియు వారి మిత్ర బృందం ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చెరినరు బర్ల సాయన్న మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ నియమాలకు లోబడి ఉంటానని తెలిపారు. సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, %ఎశ్రీ%ఎ% జీవన్ రెడ్డి తో సభలో పాల్గొన్నా టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించలని కోరిన సుజిత్ రావు ......

# నీటి విలువ తెలుసుకో!




భూమికి/ పురుడు పోసింది నీరే కదా/ జలజలలాడే గుండెను గట్టిపరుచుకొని/ కాళ్లకు నేలను తొడిగింది నీరే/ హిమఖండాలైనా/ గట్టిబండలైనా/ అవి ఘనీభవించిన నీటిస్వప్నాలే/ ఆకాశం నుంచి దూకుతూ వచ్చిన నీరు/ అమృతకలశాన్ని వెంట తెచ్చింది' అంటారు డాక్టర్ ఎన్.గోపి తన 'జలగీతం'లో. ఈ ప్రపంచంలో దేనికైనా విశ్రాంతి వుంటుందేమో గానీ, నీటికి వుండదు. ప్రకృతిలో అనుక్షణం మేల్కొని వుండేది నీరు. ప్రతి క్షణం ఎక్కడోకచోట ప్రవహిస్తూనే వుంటుంది. 'నీటి పేరు వింటేనే నిలువునా తడిసిపోతాం/ నీరంటేనే జలజలలాడిపోతాం/ నీటితనంతో ప్రాణులం/ నిత్యజీవన తేజో విరాజితులమౌతాం' అంటారు డాక్టర్ గోపి. వాగులు, వంకలు, చెలమలతో పెదవులు తడుపుకున్నాయి నదులు. నదుల నడకలతో నీటికి కొత్త మార్గాలు సమకూరాయి ధరిత్రిలో. నాగరికత తరుమూలాలను తడివేళ్లతో సేచనం చేసింది నది. నీరు ఒక సంస్కృతి ఒక చారిత్రక కృతి. సకల జీవ విన్యాసాల ఆవిష్కృతి నీరు. భూమిపై లభ్యమౌతోన్న మొత్తం నీటిలో 97 శాతానికిపైగా సముద్రజలం. కాగా, మరో రెండు శాతానికిపైగా మంచురూపంలో వుంది. మిగిలిన ఒక్క శాతంకన్నా తక్కువగా వున్న మంచినీరే జీవకోటికి పనికొచ్చేది. ఇప్పుడా మంచినీటికి పెద్ద ముప్పు ఏర్పడింది. అధిక జనాభా, పర్యావరణం వంటివి ఒక కారణమైతే, రెండోది కాలుష్యం. దీంతో మంచినీటికి గడ్డుకాలం ఏర్పడింది. ఈ పరిస్థితిని ఉపయోగించుకొని కార్పొరేట్లు నీటిని ఓ సరుకుగా మార్చేస్తున్నాయి. మరికొన్నేళ్లలో చమురు నిల్వలు అంతరించిపోతాయని అనేక నివేదికలు చెబుతున్నాయి. దీంతో ప్రపంచ దేశాలు ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారిస్తున్నాయి. చమురుకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవన విద్యుత్తు, అణు ఇంధనం వంటివి కనిపిస్తున్నాయి. కానీ అడుగంటిపోతున్న భూగర్భ జలాలకు ప్రత్యామ్నాయం ఏముంది? యావత్ ప్రాణికోటికి జీవాధారమైన నీటిని సంరక్షించుకోకపోతే మనిషి మనుగడకే ముప్పు. దేశంలో దాదాపు 30 నగరాలు నీటి సమస్య ప్రమాదపుటంచున వున్నాయి. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పిలిచే బెంగళూరు ఇప్పుడు తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. చివరకు రేషన్ మాదిరిగా నీటిని కొలతలు వేసి పంచాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది భారతదేశానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదు, యావత్ ప్రపంచమే నీటి ఎద్దడిని ఎదుర్కోనే కాలం ఎంతో దూరంలో లేదని, 2050 నాటికి ప్రపంచంలో చాలా భాగం తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కోనుందని వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ జనాభాలో 31 శాతం నీటి కొరత ప్రభావానికి గురికానుంది. గత డెబ్బై ఏళ్లలో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా, నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. నీతి అయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి 40శాతం మంది భారతీయులకు తాగునీరు అందుబాటులో వుండదు. ముఖ్యంగా నీటి వ్యాపారం ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతోంది. బహుళజాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది, నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలు తరలించుకుపోతున్నాయి. తద్వారా సహజ నీటి వనరులపై ప్రజలు తమ హక్కును కోల్పోతున్నారు. 'ఒక్కడే/ నీటికుప్ప మీద కూచొని/ కరువును వినోదిస్తాడు/ కరువును వ్యాపారం చేసే విద్యలో/ ఘనుడు వాడు' అంటారు కవి ఎన్.గోపి. ప్రకృతిసిద్ధమైన తాగునీరు, సాగునీరు ప్రజలందరి హక్కు. రక్షిత మంచినీటిని అందించాల్సిన ప్రభుత్వాలు భూమిని పీల్చి పిప్పి చేస్తున్న కార్పొరేట్ సంస్థల దోపిడీకి అప్పగించాయి. తద్వారా భూగర్భజలాలు అడుగంటిపోయి మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. 'నీరు విలువ తెలుసుకో/ నీరు నిలువ చేసుకో/ నీటితోనే భూతల్లి నిత్యము బాలింత/ ఆ నీరు వృథా చేస్తే బాధలే బతుకంతా' అంటాడో కవి. మనుషులు పెరిగినట్టు నీళ్లు పెరుగుతాయా? ప్రకృతిని విధ్వంసం చేస్తూ జలవనరులను హరిస్తున్న మనిషి ఇప్పటికైనా మేలుకోవాలి. నీటిని పొదుపు చేయాల్సిన తక్షణావసరాన్ని ప్రభుత్వాలు సైతం గుర్తించాలి. మానవ దుర్వినియోగం కారణంగా మనుగడ కోల్పోతున్న సరస్సులు, నదులు, సముద్రాలు, జలపాతాలు, వాగులు, వంకలను పరిరక్షించుకోవాలి. నీటికి ఆపన్నహస్తం అందించాలి.

# ప్రజాస్వామ్య ఆకాంక్ష




ప్రజాస్వామ్య పరిరక్షణ నినాదంతో ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో 'ఇండియా' బ్లాక్ పార్టీలు ఆదివారం నిర్వహించిన మహార్యాలీ గ్రాండ్ సక్సెస్ అయింది. బిజెపి పదేళ్ల ఏలుబడిలో ప్రజాస్వామ్యం కొడిగట్టుకుపోయేదశలో పయనిస్తున్న ఈ ప్రమాద సమయంలో, ప్రజాస్వామ్యం కోసం పరితపిస్తున్న ప్రతి ఒక్కరిలో 'ఇండియా' ప్రజా ప్రదర్శన ఆశలు చిగురింపజేసింది. ఒకే వేదికపై ఎన్‌డిఎ యేతర ప్రతిపక్ష పార్టీల యోధానుయోధులు కొలువుదీరడంతోపాటు వచ్చే ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఎలను ఓడించాలని ప్రజలకు పిలుపునివ్వడం ఆహ్వానించదగిన పరిణామం. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, ఖర్గె, రాహుల్, వామపక్ష నాయకులు ఏచూరి, రాజా, దీపాంకర్ భట్టాచార్య, డిఎంకె, ఎస్‌పి, ఆర్‌జెడి, ఆప్, జెఎంఎం, టిఎంసి, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, పవార్, ఉద్ధవ్, తదితర నాయకులు ఒకే చోట చేరిన సన్నివేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని ఆవిష్కరించింది. బిజెపిని ఐక్యంగానే ఎదుర్కొనగలమన్న తత్వాన్ని బలోపేతం కావించింది. ఎన్నికల ముంగిట జార?ండ్, ఢిల్లీ సిఎంలు హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ను మోడీ సర్కార్ కక్ష పూరితంగా ఇ.డి. కేసుల్లో ఇరికించి జైలుకు పంపింది. విపక్షాలపై బిజెపి ప్రభుత్వ దుర్మార్గపూరిత విధానాన్ని 'ఇండియా' సభ ముక్తకంఠంతో గర్హించింది. వ్యవస్థలను గుప్పెట పెట్టుకొని, ప్రతిపక్షాలపై అనైతిక దాడులకు పాల్పడుతున్న బిజెపిని గద్దె దించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చింది. 'ఇండియా' దిశా నిర్దేశంపై యావత్ దేశ ప్రజానీకం ఆలోచిస్తోంది. 'ఇండియా' సభ జయప్రదం కావడంపై బిజెపి గుండెల్లో రైళ్లుపరిగెత్తుతున్నాయని ఆ పార్టీ నేతల చేష్టల్లో తెలిసిపోతోంది. పైకి 'ఇండియా' పని అయిపోయిందని చెబుతూనే మరో వైపు విపక్షాలపై ఇ.డి, ఐ.టి, సిబిఐ వంటి వాటి ప్రయోగ ఫలితమే కేజ్రీవాల్, సోరెన్ అరెస్టులు. కాంగ్రెస్‌కు ఐ.టి నోటీసుల ప్రహసనం, కేరళ సిఎం పినరయి కుమార్తెపై ఇ.డి కేసు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఎన్‌డిఎ కి 400 సీట్లంటున్న బిజెపి, విపక్షాలను అంతగా వేటాడి వేధించడం చూస్తుంటే ఆ పార్టీలో భయాందోళనల స్థాయేమిటో అర్థమవుతుంది. అవినీతిపరులను శిక్షించడం 'ఇండియా'కు ఇష్టం లేదంటున్న మోడీ, అవినీతిని, క్విడ్‌ప్రోకోను, క్రోనీ కేపిటలిజాన్ని ఎలక్టోరల్ బాండ్లతో చట్టబద్ధం చేసి, సుప్రీం కోర్టులో అభిశంసనకు గురికావడంపై ఏం సమాధానం చెబుతారు? యుపి, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్, ఢిల్లీ, హర్యానా వంటి ప్రధాన రాష్ట్రాల్లో 'ఇండియా' పార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లు కుదిరాయి. మహారాష్ట్రలో కూడా అదే దిశగా వెళుతున్నాయి. దేశ వ్యాప్తంగా 300 పైగా సీట్లలో ఎన్‌డిఎను, ఇండియా నేరుగా ఎదుర్కొంటోంది. ఇదే బిజెపికి కంటగింపుగా మారింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక యుపిలోని మీరట్‌లో మోడీ తొలి ఎన్నికల సభలో తమ అసలు సిసలు భవిష్యత్ కార్యాచరణేమిటో తేల్చేశారు. పదేళ్లలో చూపింది ట్రయల్ మాత్రమేనని వచ్చే ఐదేళ్లలో అసలు సినిమా చూపిస్తామన్నారు. 400 సీట్లు కనుక వారికి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తారని, నియంతృత్వాన్ని పాదుకొల్పుతారన్న భయాందోళనలకు మోడీ వ్యాఖ్యలు బలం చేకూరుతున్నాయి. ఎప్పుడో 1974లో తమిళనాడు సమీపంలోని 'కచ్చతీవు' దీవిని ఇందిరాగాంధీ శ్రీలంకకు ఇచ్చేశారంటూ కొత్త వివాదం లేవనెత్తడం విద్వేష వ్యాప్తి, తద్వారా ఓట్ల లబ్ధి కోసమే. గతంలోనూ రామసేతు వివాదం ఇలాగే లేవదీశారు. ఇప్పటికే బిజెపి దశాబ్ద జమానాలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరలు, ఆకలి పెరిగాయి. మానవాభివృద్ధి సూచిలన్నింటిలో మనదే అధమ స్థానం. ఈ భ్రష్టత్వాలకు అదనం రాజ్యాంగ ధ్వంసం, ప్రజాస్వామ్య హననం, మతతత్వము. నియంతృత్వ దిశలోకి దేశం జారే ప్రమాదం ఏర్పడుతోంది. 'నాడు 1975లో కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా రాంలీలా మైదానంలో లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో పెద్ద ర్యాలీ జరిగింది. ఇప్పుడు బిజెపి ప్రభుత్వ అప్రకటిత ఎమర్జెన్సీకి ప్రతిఘటనగా ర్యాలీ జరుగుతోంద'ని సిపిఎం నేత సీతారాం ఏచూరి చరిత్రను గుర్తు చేయడం సందర్భోచితం. ఇండియా బ్లాక్ ఆ స్ఫూర్తిని పుణికిపుచ్చుకొని రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల విశాల మద్దతు సాధించాలి.

# విద్యాహక్కు చట్టం అమలు ఏది



పాఠశాలకు వెళ్లాల్సిన బడి ఈడు పిల్లలు బడిలో చేరడం, చేరినవారు కొనసాగడం, వారందరూ ఆనందంగా అర్థవంతంగా నేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడానికి 13 ఏళ్ల క్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈ చట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలన్నీ పాతిక శాతం సీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే ఈ చట్టం నిబంధనను ఖాతరు చేస్తున్న వారు కనిపించడం లేదు. అడ్డంగా చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తున్నప్పటికీ పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేదు. దీంతో క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడంవల్ల దేశంలో 6 కోట్ల మంది పిల్లలు పాఠశాల మొహమే చూడడం లేదు. అన్నిటినీ మించి బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం (ఎన్ఇపి) విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వుంది.

### చట్టం అమలులో నిర్లక్ష్యం

సమాజంలో కొంత మంది పిల్లలు బడి బయట ఉండిపోవడం, బాల కార్మికులుగా పనుల్లో కారా?నాల్లో గనుల్లో పని చేయడం, వారి ప్రవేశానికి పాఠశాల నియమ నిబంధనలు అడ్డంకి రావడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రాథమిక హక్కుగా మారిన విద్యను పిల్లలందరూ పొందడానికిగాను ఉచిత నిర్బంధ విద్యకు 'బాలల విద్యా హక్కు చట్టం-2009' దేశవ్యాప్తంగా 2010 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చింది. చట్టం అమలులోకి వచ్చిన సందర్భాన్ని ప్రస్తావిస్తూ అప్పటి ప్రధాని మాట్లాడుతూ జాతి, మత, కులాలకు అతీతంగా దేశంలోని బాలలందరిని బడిలోకి చేర్పించి నాణ్యమైన విద్యను చట్టం ద్వారా అందిస్తామన్నారు. కానీ నేటికీ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం నెరవేరలేదు. చట్టం సక్రమంగా అమలు కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో 6 శాతం నిధులను విద్యాభివృద్ధికి కేటాయించాలి. అరకొర కేటా యింపులతో అద్భుత ఫలితాలు సాధించడం సాధ్యం కాదనే విషయాన్ని గతంలో సుప్రీంకోర్టు తేల్చి చెప్పినప్పటికీ ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు పేలవంగా ఉంటున్నాయి. నేటికీ ప్రాథమిక పాఠశాల లేని గ్రామాలు, మౌలిక సదుపాయాలు లేమి, ఉపాధ్యాయుల కొరతతో విద్యా రంగం అవస్తలు పడుతోంది. కరోనా కాలంలో దేశంలో 92 లక్షల బాలబాలికలు బడికి దూరం అయ్యారని పలు గణాంకాలు విశ్లేషణ చేస్తున్నాయి. అలాగే ఇటీవల కాలంలో మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు నాలుగు లక్షలకు పైగా తగ్గారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా బడి ముఖం చూడని పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ఉద్దేశించిన పథకం సమగ్ర శిక్షా అభియాన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఎందుకూ కొరగానిదిగా మారింది.

### అమలుకు నోచుకోని చట్టం నిబంధనలు

విద్యా హక్కు చట్టం సెక్షన్ 12 ప్రకారం దేశంలోని ప్రతి కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి ప్రవేశాల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఇందులో భాగంగా వికలాంగులు, అనాథలు, వీధి బాలలకు 5 శాతం, ఎస్‌సి బాలలకు 10 శాతం, గిరిజన బాలలకు 4 శాతం, వెనుకబడిన వర్గాల పిల్లలకు 6 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలి. కానీ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో అధిక శాతం పాఠశాలలు ఈ చట్టం నిబంధనలను పాటించడం లేదు. అలాగే సెక్షన్ 13 ప్రకారం ప్రాథమిక స్థాయిలో వివిధ పాఠశాలల్లో పిల్లల ఎంపిక కోసం ఎలాంటి ఎంట్రన్స్‌లను నిర్వహించకూడదు. కానీ ఈ చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తూ మన రాష్ట్రంలో గురుకుల, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల ఎంపిక కోసం ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం ఎలాంటి క్యాపిటేషన్ రుసుములు తీసుకోకూడదు. కానీ ఈ చట్టం నిబంధనలు బేఖాతరు చేస్తూ డొనేషన్, అడ్మిషన్ ఫీజులను ఇబ్బడి ముబ్బడిగా వసూలు చేస్తున్నాయి. అలాగే సెక్షన్ 18 ప్రకారం గుర్తింపు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నడపరాదు. అలా నడిపితే ఈ చట్టం నిబంధనల ప్రకారం జరిమానాలు వసూలు చేయవచ్చు. కానీ చాలా గ్రామీణ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలలు నెలకొల్పుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలను నడుపుతున్నారు. దీనిపై ప్రభుత్వాల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు.

### చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలి

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం సత్ఫలితాలను ఇవ్వాలంటే విద్యా హక్కు చట్టం సెక్షన్ 25 ప్రకారం మొదట పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రస్తుతం దేశంలో 9 లక్షల ఉపాధ్యాయ పోస్టులు, అలాగే రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ఉన్నాయి. విద్యా హక్కు చట్టం నిబంధనలకు అనుగుణంగా వాటిని వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి. బాలకార్మికులను 'ఆపరేషన్ స్మైల్' వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు గుర్తిస్తూ బడి ఈడు పిల్లలందరూ బడిలో కొనసాగేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. పిల్లల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా పాఠశాల విద్య ఉండాలి.

ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం ఏకతాటిపై నిలిచి మొక్కవోని దీక్షతో కృషి చేస్తే విద్యా హక్కు చట్టం లక్ష్యాలు నెరవేరతాయి.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

శుక్రవారం - 19 - ఏప్రిల్ - 2024

## ఏపీలో నాలుగు బహిరంగ సభల్లో

# పాల్గొననున్న ప్రధాని మోదీ



అమరావతి: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్డీఏ కూటమి నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు. 3 పార్టీల నేతలు కలిసి పాల్గొన్న సభలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో.. ఉమ్మడిగా నిర్వహించే సభలపై ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటారని కూటమి నేతలు చెబుతున్నారు. భాజపా అభ్యర్థులు పోటీ చేస్తున్న అనకాపల్లి, రాజమహేంద్రవరం, కడప లేదా రాజంపేట, మరో నియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభల్లో మోదీతో పాటు, తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పాల్గొంటారని సమాచారం. ఈలోగా వీలైనన్ని సభల్లో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ నిర్ణయించారు. ఈనెల 24న రాయలసీమలోని రాజంపేట, రైల్వే కోడూరు సభల్లో ఇద్దరు నేతలు పాల్గొననున్నారు. 19న ఆలూరు, రాయదుర్గం, 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడు ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

# బెయిల్ కోసం కేజ్రీవాల్ పాట్లు జైల్లో అవి తింటున్నారట!!



ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మనీలాండరింగ్ ఆరోపణలతో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ కోసం పడరాని పాట్లు పడుతున్నాడు. అంతేకాదు తినకూడనివి అన్నీ తింటున్నారు. తాజాగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు కోర్టుకు అరవింద్ కేజ్రీవాల్ కు సంబంధించి ఆసక్తికరమైన విషయాలను చెప్పారు. ఇంతకు ఏం జరిగిందంటే..

### కోర్టులో కేజ్రీవాల్ పిటీషన్.. విచారణ

అరవింద్ కేజ్రీవాల్ డయాబెటిస్ పేషెంట్ కావడంతో ఆయన చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ ఇటీవల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక ఈ పిటిషన్ పై నేడు విచారణ జరిపిన ప్రత్యేక కోర్టుకు ఈడి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పైన సంచలన ఆరోపణలు చేసింది.

### కేజ్రీవాల్ ఫుల్ గా ఇవి తింటున్నారు: ఈడీ

కేజ్రీవాల్ అభ్యర్థనను వ్యతిరేకించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఇంటి భోజనానికి కేజ్రీవాల్ కు అనుమతి ఉండడంతో ఆయన తనకు ఇష్టమైన ఆహారపదార్థాలను తింటున్నారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. డయాబెటిస్ పేషెంట్ అయినప్పటికీ చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అరటిపండు, మామిడి పండ్లు , స్వీట్లు, ఆలూ పూరి వంటివి తింటున్నారని, షుగర్ లెవెల్స్ పెరిగే ఆహారాన్ని ఆయన ఉద్దేశపూర్వకంగా తింటున్నారని, కేజ్రీవాల్ బెయిల్ కోసం ఇదంతా చేస్తున్నారని ఈడి ఆరోపించింది.

### కేజ్రీవాల్ షుగర్ లెవల్స్ హై..

జైల్లో కేజ్రీవాల్ కు రోజుకు రెండుసార్లు షుగర్ లెవెల్స్ చెక్ చేస్తున్నారని ఈడి వెల్లడించింది. ఏప్రిల్ 1వ తేదీన అరెస్టు చేసిన నాటి నుండి ఇప్పటివరకు జైల్లో ఆయన షుగర్ లెవెల్స్ రెట్టింపు అయ్యాయని ఈడి కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళింది. ఇక ఈడీ వాదనతో ఏకీభవించని కేజ్రీవాల్ తరపు న్యాయవాది ఈడీ ఆరోపణలను ఖండించారు. ఈడీ ఆరోపణలను ఖండించిన కేజ్రీవాల్ న్యాయవాది, కోర్టు ఏమందంటే కేజ్రీవాల్ కు ఇంటి భోజనం రాకుండా చేయడానికి ఈ డి ప్రయత్నం చేస్తుందని అందుకే కుట్రపూరితమైన ఆరోపణలు చేస్తున్నారని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు ధర్మాసనం అరవింద్ కేజ్రీవాల్ కు సంబంధించిన భోజనంతో పాటు, డైట్ చార్ట్ పై శుక్రవారం లోపు నివేదిక ఇవ్వాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించారు . దీనిపై తదుపరి విచారణను రేపటికి వాయిదా వేశారు.

## మరోసారి బద్ధలైన రువాంగ్ అగ్నిపర్వతం ..

# విమానాశ్రయం మూసివేత



జకార్తా : ఇండోనేషియాలో రువాంగ్ అగ్నిపర్వతం నుండి రాళ్లు, లావా, బూడిద వెదజల్లడంతో అప్రమత్తమైనట్లు గురువారం అధికారులు తెలిపారు. సమీపంలోని వందలాది మంది ప్రజలను ఖాళీ చేయించామని, విమానాశ్రయాన్ని కూడా మూసివేసినట్లు వెల్లడించారు. సునామీ హెచ్చరికలు జారీ చేయడంతో ఆ ప్రాంతంలో ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. ఉత్తర సులవేసి ప్రావిన్స్‌లోని మారుమూల ప్రాంతంలో ఉండే ఈ అగ్నిపర్వతం బుధవారం మరోసారి విస్ఫోటనమైనట్లు అధికారులు తెలిపారు. దీంతో లావా, రాళ్లతో పాటు ఆకాశంలో సుమారు మూడు కిలోమీటర్ల మేర బూడిద కమ్మేసింది. సుమారు 800 మందికి పైగా ఆ ప్రాంతం నుండి తరలించామని, అగ్నిపర్వత సంస్థ హెచ్చరికల మేరకు తరలింపు జోన్‌ను మరింత పెంచినట్లు తెలిపారు. హైరిస్క్ ఉన్న ప్రాంతాల్లో సుమారు 1, 500 మందిని తరలించాల్సి వుందని, సుమారు 12,000 మంది ప్రభావితమౌతారని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా పలు విమానయాన సంస్థలు విమానాలను రద్దు చేశాయి.

## పక్కా ప్లాన్‌తో చేసిన దాడే.. ఆకతాయిల చర్య కాదు..!



విజయవాడలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి పక్కా ప్లాన్‌తో చేసిందే.. అది ఆకతాయిల చర్య కాదన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి.. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ప్రచార రథాలను ప్రారంభించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పార్టీ కోసం పని చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో సీఎం వైఎస్ జగన్ చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ముందుకొచ్చారు.. మన రాష్ట్రంలో మళ్లీ సీఎం వైఎస్ జగన్ పాలన రావాలని కోరుకుంటున్నారని వెల్లడించారు. ఇక, సీఎం జగన్ పై దాడి పక్కా ప్రణాళికతో చేసిందే.. ఇది ఆకతాయిల చర్య కాదని పేర్కొన్నారు. సీఎం జగన్‌పై దాగి ఘటన మీద టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాటలు అర్థరహితం అని మండిపడ్డారు. ఈ ఘటన వెనుకనున్నవారు బయటకు రావాలి.. కానీ, వాళ్లను ఇరికించాల్సిన అవసరం మాకేముంది? అని ప్రశ్నించారు. బోండా ఉమానా, ఆయన కంటే పెద్ద వాళ్ళు ఉన్నారా విచారణలో తేలుతుందన్నారు. తప్పు చేసినోడు నన్ను ఇరికించారాని మాట్లాడితే చెల్లుతుందా..? అని నిలదీశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. కాగా, సీఎం వైఎస్ జగన్ పై దాడి కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఈ రోజు ఈ కేసులో ఏ-1గా భావిస్తోన్న వ్యక్తిని కోర్టులో హాజరుపర్చిన విషయం విదితమే.

# తొలిదశ పోలింగ్‌కు సర్వం సిద్ధం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: సార్వత్రిక ఎన్నికల తొలిదశ పోలింగ్ శుక్రవారం ప్రారంభం కానుంది. అందుకు కేంద్ర ఎన్నికల సంఘం స్వరం సిద్ధం చేసినట్లు ప్రకటంచింది. ఈ తొలి దశ పోలింగ్‌లో 16.63 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపింది. అందులో 8.4 కోట్ల మంది పురుషులు కాగా, 8.23 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని వివరించింది. అయితే 35.67 లక్షల మంది తొలిసారి తమ ఓటు హక్కు వినియోగించనున్నారని పేర్కొంది. ఈ దశలో మొత్తం 1.87 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు విశదీకరించింది. ఈ తొలి దశలో పోలింగ్ ప్రక్రియ కోసం 18 లక్షల మంది సిబ్బంది సేవల వినియోగించుకొంటున్నట్లు తెలిపింది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుందంది. అందులో 1,625 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు స్పష్టం చేసింది. వారిలో 1,491 మంది పురుషులు కాగా 134 మంది మహిళలు ఉన్నట్లు వివరించింది. ఇక ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం 41 హెలికాప్టర్లు, 8 ప్రత్యేక రైళ్లు, సుమారు లక్ష వాహనాలు వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఈ తొలి దశ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు షటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు వివరించింది. అందుకోసం కేంద్ర బలగాలను మోహరిస్తున్నట్లు స్పష్టం చేసింది. 50 శాతం కంటే అధికంగా పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ చేయడంతోపాటు అన్ని పోలింగ్ స్టేషన్‌లలో మైక్రో అబ్జర్వర్‌లను నియామించానట్లు తెలిపింది. ఈ దశ పోలింగ్ కోసం మొత్తం 361 పరిశీలకులను నియమించామని చెప్పింది. అలాగే 127 మంది సాధారణ పరిశీలకులు, 67 మంది పోలీసు పరిశీలకులు, 167 మంది వ్యయ పరిశీలకులను నియమించినట్లు ఈసీ ప్రకటించింది. ఇక 4,627 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 5,208 స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ టీమ్‌లు, 2,028 వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు, 1,255 వీడియో వ్యూయింగ్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఈసీ వివరించింది. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను కఠినంగా నియంత్రిస్తున్నట్లు ప్రకటించింది. ఆ క్రమంలో వేగంగా స్పందించేందుకు 24 గంటలూ ఈ బృందాలు నిఘా ఉంచుతుయని తెలిపింది. 1,374 అంతర్ రాష్ట్ర, 162 అంతర్జాతీయ సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీల కోసం ప్రత్యేక బృందాలు నియమించామని వివరించింది. మద్యం, మాదకద్రవ్యాలు, నగదు, ఉచితాల అక్రమ ప్రవాహ నివారణ కోసమే ఈ భద్రత చర్యలు చేపట్టిన ఈసీ విశదీకరించింది. అలాగే సముద్ర, వాయు మార్గాల్లోపై కూడా గట్టి నిఘా ఉంచామని తెలిపింది. 85 ఏళ్ళు దాటిన 14.14 లక్షల మంది వృద్ధులు, 13.89 లక్షల మంది వికలాంగులు.. వారికి సౌకర్యం ఉన్న చోట ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం వివరించింది. 102 లోకసభ నియోజకవర్గాల పరిధిలో అయిదువేలకుపైగా పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా మహిళా అధికారులే విధులు నిర్వహిస్తున్నారని చెప్పింది. సుమారు వెయ్యి పోలింగ్ కేంద్రాలను వికలాంగులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ తొలి దశలో 102 లోకసభా నియోజకవర్గాలతో పాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని 92 అసెంబ్లీ స్థానాలకు సైతం ఎన్నికలు జరగుతున్నాయంది. ఇక 102 స్థానాల్లో 73 జనరల్, 11 ఎస్టీ, 18 ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నాయని ఎన్నికల సంఘం వివరించింది.

# హిందూ మతాన్ని మాత్రమే మీ చరిత్ర అంగీకరించదా




'మతాన్ని చరిత్ర అంగీకరించదు' అంటూ ఏప్రిల్ 7న కొప్పర్తి వెంకట రమణమూర్తి రాసిన వ్యాసంలో మతం చరిత్రగా, చరిత్ర మతంగా మారుతున్న నేటి పరిస్థితుల్లో చరిత్రకు మతానికి ఉండే వైవిధ్యాన్ని ప్రశ్నించి సమాధానం రాబట్టుకోవలసిన అవసరం ఉందని చెబుతూ, హిందువులకు సంబంధించిన ఆధ్యాత్మిక విషయాలను స్పృశిస్తూ, శ్రీకృష్ణుడు, శ్రీరాముని అవతార విషయాలను ప్రస్తావించారు. కానీ ఆ వ్యాసం ధోరణి చూస్తే కేవలం హిందూ మతాన్ని మాత్రమే చరిత్ర అంగీకరించదు అని చెప్పకనే చెప్పినట్లు ఉంది. మతానికి వస్తువు దేవుడు, చరిత్రకు వస్తువు గతం - అంటే మానవునికి సంబంధించిన గతంలోని విషయాలు అని అర్థం. మతానికి వస్తువు దేవుడు అనేది క్రైస్తవం, ఇస్లాంలకు సంబంధించిన భాషణం. ముస్లింలను, క్రైస్తవులను మినహాయిస్తే (ప్రభుత్వ లెక్కల్లో చెప్పినట్లు) నానా కులాలుగా విడిపోయిన హిందువులు అనుసరించేది మతం కాదు. ఇది ఒక జీవన విధానం. ఈ జీవన విధానంలో ఏ సాంప్రదాయం, ఏ ఆచారం ఒకరి సొత్తుగా లేదు. హిందువులు అనుసరించే ఆచారాలు, సాంప్రదాయాలు ప్రార్థనా విధానాలు, ఆరాధనా పద్ధతులను లోతుగా అధ్యయనం చేసిన సుప్రీంకోర్టు హిందువులు పాటించేది ఒక జీవన విధానమే కానీ మతం కాదని తేల్చి చెప్పింది. ఇందుకు కారణం లేకపోలేదు. యజ్ఞోపవీతం ధరించి, నిత్యం నియమానుసారంగా గాయత్రీ మంత్రం జపించే బ్రాహ్మణుడికీ, కొండల్లో జీవిస్తూ కొండ దేవరను పూజించే కోయ జాతి వాడికీ ఆరాధనా విధానంలో ఎంతో వ్యత్యాసం కనబడుతుంది. అయినప్పటికీ వీళ్లిద్దరిని హిందువులుగానే ఈ దేశ ప్రభుత్వం గుర్తిస్తుంది. చరిత్రకు మతం లేదని చెప్పడం వాస్తవమేనా? ఇది వాస్తవమైతే క్రైస్తవ మతానికి సంబంధించిన క్రీస్తును చరిత్రను లెక్కించడానికి ప్రామాణికంగా ఎందుకు తీసుకుంటున్నారు? చరిత్రకు మతం లేకపోవచ్చు. చరిత్ర తనకు తాను చెప్పుకోదు! చరిత్రను వ్యాఖ్యానించేది మానవులే కదా! చరిత్రను వ్యాఖ్యానించే వారిలో నిష్పాక్షికత లోపిస్తే ఒక మతంలోని విషయాలు మరుగునపడడమో, ఆ మతానికి దుర్వ్యాఖ్యలను జోడించడమో జరుగుతుంది కదా ఈ దేశ చరిత్రను రాసింది బ్రిటిష్‌వాళ్ళు. వేద సాహిత్యంలో భాగాలైన వేదాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు, బ్రాహ్మణికాలను ఆంగ్లీకరించింది పాశ్చాత్యులు. ఈ విషయంలో భారతదేశానికి సంబంధించిన సంస్కృత పండితులకు ఏ మాత్రం పాత్ర లేదు. భారత రాజ్యాంగ రచనా సభ్యులు మన దేశ రాజ్యాంగాన్ని రూపొందించడంలో అమెరికా, బ్రిటన్, రష్యా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాల రాజ్యాంగాలలోని ముఖ్య విషయాలను తీసుకున్నారనే విషయం సత్య దూరం కాదు. మన దేశానికి సంబంధించిన వేద సాహిత్యాన్ని విశ్లేషించే వామపక్షవాదులు ఇదే తంతును అనుసరించారు. ఈ వ్యాసంలోని నేపథ్యం కూడా అదే! చరిత్ర నిజాన్ని ఆధారాలతో సహా తెలియజేస్తుందని చెప్పడం ఎంతవరకు వాస్తవం? 1922లో హరప్పా, మొహంజోదార ప్రాంతాలలో సింధూ నాగరికత శిథిలాలు బయటపడేంత వరకు భారతదేశానికి పురాతన చరిత్ర లేదని బ్రిటిష్ చరిత్రకారులు వాదిస్తూ వచ్చారు. అంతవరకు భారతదేశ చరిత్ర గురించి చెప్పిన చారిత్రక విషయాలు అసత్యాలుగా మారిపోయాయి. 40 సంవత్సరాల క్రితం ఫ్లూటో సౌర కుటుంబంలో ఒక గ్రహం అని చెప్పింది చరిత్ర. ఇప్పుడు ఆ సత్యం కాస్తా అసత్యమై నిలబడింది. అంటే గతానికి అంటే చరిత్రకు సంబంధించిన విషయాలలో కొత్తవి చేరినప్పుడు పాతవి అసత్యాలుగా మిగిలిపోతాయి. ఋగ్వేద రచన క్రీస్తు పూర్వం 2000-1500 సంవత్సరాలలో జరిగి ఉండవచ్చునని, ఎవరో రస హృదయులు రాశారని చెప్పడం వాస్తవమేనా ఇక ఆధ్యాత్మిక సాహిత్యంలోని దేవాసుర సంఘర్షణను బ్రిటిష్‌వాళ్లు అల్లిన కట్టుకతల చరిత్ర అయిన ఆర్య ద్రావిడ వాదంతో అనుసంధానం చేయడం వ్యాసకర్త చేసిన విచిత్రమైన విన్యాసం. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మన్ జాత్యాహంకారం ఓడించబడటంతో ఆర్యులు ఒక జాతి అనే వాదం ప్రపంచంలో తిరస్కరించబడింది. కానీ భారతదేశంలోని వామపక్షవాదులు దానినే పట్టుకొని ఊగులాడుతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. ఈ వాదాన్ని వదులుకుంటే వామపక్ష చరిత్రకారులకు, వామపక్ష మేధావులకు, వామపక్ష నాయకులకు మనుగడ ఉండదు. ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనపై 1857లో భారతదేశంలో అన్ని ప్రాంతాల ఆచార సాంప్రదాయాలకు అతీతంగా తిరుగుబాటు చేశారు. దీనిని ప్రథమ భారత స్వాతంత్ర సమరం అంటారు. ఈ సమరం బ్రిటిష్ పాలకులు మేధావుల ఆలోచనలను మార్చింది. ఈ దేశంలో బ్రిటిష్ పాలనను స్థిరీకరించుకోవడానికి ఆర్య ద్రావిడ వాదాన్ని, హిందువులు ముస్లింలు వేరు వేరు జాతులవారు అనే ద్విజాతి సిద్ధాంతాన్ని (సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ చేత చెప్పించి) భారతీయుల బుర్రల్లోకి ఎక్కించారు. ముస్లిం లీగ్, ద్రవిడ పార్టీలు బ్రిటిష్ వాళ్లకు అనుకూలంగా, స్వాతంత్ర్య ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశాయనే విషయం చాలామంది భారతీయులకు తెలియదు. వేద జ్ఞానానికి మూలపురుషుడైన వేద వ్యాసమహర్షిని 'వ్యాసుడనే ఋషి నాలుగు వేదాలను వర్గీకరించాడంట' అని వ్యంగంగా చెప్పడం వెనుక భారతీయ రుషి పరంపర పైన వ్యాసకర్తకు ఉండే వ్యతిరేక భావన అర్థమైంది. మతం హఠాత్తుగా మొదలవుతుందని ఒకచోట చెప్పి, మానవ నాగరికతలో ఒక పనిముట్టు, ఒక వ్యవస్థ రూపాంతరము చెందినట్లు, మత భావనలు కూడా రకరకాలు రూపాలు తీసుకుంటాయని మరోచోట చెప్పడాన్ని బట్టి వ్యాసకర్త భారతీయ సాంస్కృతిక విషయాలలోని క్లిష్టతను అర్థం చేసుకోలేదనిపిస్తోంది. అసలు మతాన్ని చరిత్ర రూపంలోకి ఎందుకు తీసుకొచ్చినట్టు? శివుడిని లింగ రూపంలో ఎందుకు ప్రతిష్టిస్తారు? దీనికి ఆధ్యాత్మికపరమైన కోణాన్ని అర్థం చేసుకోకుండా, చిత్త చాంచల్యంతో, లైంగిక పరిభాషలో విశ్లేషించడం విజ్ఞత అనిపించుకోదు.

# ఇరాన్‌తో మైత్రి భారత్‌కు ముఖ్యం



ఇజ్రాయెల్‌పై ఇరాన్ సైనిక దాడులతో మధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు మొదలయ్యాయి. సువిశాల అరబ్ ప్రపంచం చుట్టుప్రక్కల తన అనుబంధ లేదా ప్రాయోజిత సాయుధ దళాల ద్వారా షియా ఇరాన్ విస్తరిస్తున్న తీరు సున్నీ అరబ్బు వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. మధ్య ప్రాచ్య ముస్లిం దేశాల మధ్య జరుగుతోన్న ఈ ప్రచ్ఛన్న యుద్ధ ప్రభావం ఆ ప్రాంతం పైనే కాకుండా భారత్ సహా అనేక దేశాలపై పడడమే ఇప్పుడు ప్రపంచానికి కలవరం కలిగిస్తున్న అంశం. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడానికి భారత్ ఉవ్విళ్లూరుతున్నది. భారత్ ఆకాంక్ష నెరవేరాలంటే మధ్యప్రాచ్య అరబ్బు ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనాల్సిన అవసరం ఉన్నది. షియా ఫార్సీ ఇరాన్, సున్నీ అరబ్బు గల్ఫ్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్క భారతదేశానికే కాకుండా ఐరోపా, అమెరికాల వాణిజ్యాభివృద్ధికి విఘాతం కలిగించేవిగా ఉన్నాయి. ఐరోపా నుంచి భారత్, ఇతర ఆసియా దేశాలకు జరిగే ఎగుమతులు దిగుమతులు అన్నీ కూడ ఈ ప్రాంతంలోని సముద్రజలాల ద్వారా జరుగుతాయి. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఫ్రాన్స్‌కు ఎగుమతయ్యే ఔషధాలు లేదా గుజరాత్ నుంచి బ్రిటన్‌కు ఎగుమతయ్యే రసాయనాలతో అరబ్బు దేశాలకు ఎలాంటి సంబంధం లేకున్నా వాటిని రవాణా చేసే నౌకలన్నీ కూడ అరబ్బు దేశాల తీరాల గుండా వెళతాయి. అలనాటి కాలంలో స్వామి వివేకానంద, మహాత్మాగాంధీలు ఇదే మార్గాన బ్రిటన్, అమెరికా దేశాలకు వెళ్ళారనేది ఇక్కడ గమనార్హం. ఐరోపా మధ్యధరా సముద్రం నుంచి ఈజిప్టు, సూడాన్, సౌదీ అరేబియా, యమన్, ఇథియోపియా దేశాల ఎర్ర సముద్రం మీదుగా అరేబియా, హిందూ మహాసముద్రాల ద్వారా భారత్‌కు, అటు నుంచి ఇతర ఆసియా దేశాలకు నౌకాయానం జరుగుతుంది. ప్రపంచ వాణిజ్య లావాదేవీలకు కీలకమైన ఈ మార్గంలో ఏ రకమైన ఉద్రిక్తత చెలరేగినా సరఫరా వ్యవస్థకు విఘాతం కలగడమే కాకుండా గల్ఫ్ దేశాల నుంచి రవాణా అయ్యే చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీనివల్ల భారత్‌తో సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లు అతలాకుతలమవుతాయి. ఇజ్రాయెల్‌కు వెళ్లుతున్న నౌకలపై ఇరాన్ సమర్థక హూతీ సాయుధ దళాలు చేస్తున్న దాడుల కారణాన ఇప్పటికే ప్రపంచ నౌకాయానంలో అనిశ్చిత పరిస్థితి నెలకొని ఉన్నది. మరో వైపు నౌకాయాన వ్యయం పెరిగి ధరల హెచ్చుదలకు దారితీస్తోంది. ఇప్పటి వరకు అరేబియా సముద్ర తీరంలో చాల ఇరుకైన జలసంధిలో ఇరాన్‌కు భౌగోళిక అనుకూలత ఉండగా హూతీ దళాల ద్వారా ఎర్రసముద్రంలో సైతం నౌకలపై దాడులు చేసే సామర్థ్యం ఆ దేశానికి సమకూరింది. ఇది సహజంగా ఆందోళన కలిగించే అంశం. కౌటిల్యుడు 'అర్థశాస్త్రం'లో బోధించినట్లుగా సముద్రాలపై పట్టు ఉన్న వారికే ప్రపంచంపై అధిపత్యం ఎక్కువగా ఉంటుంది. అందుకే నౌకాయానంపై పట్టుకలిగిన పోర్చుగీసు, ఫ్రాన్స్ ఆ తర్వాత బ్రిటన్ తమ సామ్రాజ్యవాద విస్తరణలో సఫలీకృతమయ్యాయి. కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్ ఈ రకంగా నౌకాయానంపై పట్టు బిగిస్తుండడానికి తోడుగా సైనికంగా అత్యంత శక్తిమంతమైన ఇజ్రాయెల్‌తో ఢీకొనడానికి చేస్తోన్న హెచ్చరికలు సహజంగానే మధ్య ప్రాచ్యంలో అలజడిని రేపుతున్నాయి. భారతదేశం, మధ్యప్రాచ్య అరబ్బు, ఇజ్రాయెల్ దేశాలతో సహా ఐరోపాను కలుపుతూ తలపెట్టిన నూతన రవాణా మార్గం ఒకటి భారత్ దశ, దిశను మార్చివేయగలదు. రైలు, రోడ్డు, నౌకాయానం ద్వారా ఈ దేశాల మధ్య దూరం తగ్గిస్తూ వాణిజ్యావకాశాలను పెంపొందించే ఈ బృహత్తర పథకాన్ని అమలుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలు చాల వరకు సఫలీకృతమయ్యాయి. మోదీ విదేశాంగ విధాన విజయగాథలో ఈ కారిడార్ అగ్రగణ్యమైంది. అదానీ గ్రూప్ ఆధ్వర్యంలోని గుజరాత్‌లో అరేబియా సముద్ర తీరంలోని ఓడరేవుల నుంచి నేరుగా యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌదీ అరేబియా మీదుగా విశాల ఐరోపా ఖండానికి సులభతరమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అందరు ఆర్థికంగా బలోపేతం కావాలనేది ఈ పథకం ఉద్దేశ్యం. చైనా సిల్కు రూట్‌కు ప్రత్యామ్నాయంగా ఇది ఉపయోగపడే అవకాశాలు ఉండడంతో అమెరికా కూడా ఈ అంతర్జాతీయ రవాణా మార్గానికి సానుకూలంగా ఉంది. మధ్య ప్రాచ్య ప్రాంతంలో వివాదాలకు కేంద్రబిందువు అయిన ఇరాన్ కూడ భౌగోళికంగా ఐరోపాకు సమీపంలో ఉంది. పాకిస్థాన్, చైనా సహాయంతో ఇది సిల్క్ రూట్‌లో నల్లసముద్రం మీదుగా నేరుగా రష్యాకు చేరుకోగలుగుతుంది. భారత్‌కు గల్ఫ్ మీదుగా ఐరోపాకు చేరడం ఎంత ముఖ్యమో, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, మాజీ సోవియట్ దేశాల మీదుగా ఐరోపాకు వెళ్ళే మార్గం కూడా అంతే ముఖ్యం. ఈ అంతర్జాతీయ రవాణా మార్గంపై భారత్‌కు ప్రత్యేక ఆసక్తి ఉన్నది. అయితే ఇరాన్‌పై ఉన్న ఆంక్షలు, అమెరికా దౌత్యం, గల్ఫ్ దేశాలతో స్నేహ బంధం కారణంగా సిల్క్ రూట్‌కు ప్రత్యామ్నాయమైన ఈ అంతర్జాతీయ రవాణా మార్గం విషయంలో ముందుకు వెళ్ళలేకపోతుంది. ఈ మార్గం విషయంలో పూర్తి పురోగతి సాధించినప్పుడే పాకిస్థాన్‌ను పూర్తిగా ఏకాకిని చేయడంలో భారత్ సఫలమవుతుంది. ఈ కారణంగానే ఇరాన్‌తో పటిష్ఠ మిత్రత్వాన్ని భారత్ కోరుకొంటుంది. గల్ఫ్, అమెరికా, ఇజ్రాయెల్‌ల పట్ల తన వైఖరి ఎలా ఉన్నా ఇరాన్ విషయంలో మాత్రం భారత్ సదా ఆచితూచి అడుగులు వేస్తోంది. ఆ మాటకొస్తే అనేక దేశాలు సైతం అటువంటి వైఖరినే అవలంబించడం గమనార్హం. తాజాగా ఇరాన్ - ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య కూడ నేరుగా ఒక పక్షం వైపు మొగ్గకుండా భారత్ వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తుంది. మధ్య ప్రాచ్య పరిణామాలు భారత్‌కు దౌత్యపరంగా ఒక సంక్లిష్ట పరిస్థితిని కల్పించాయనడంలో సందేహం లేదు.

## థైరాయిడ్ ఉన్నవారు వైట్ రైస్ తినొచ్చా ?
# నిపుణుల సలహా ఏంటి?




థైరాయిడ్.. శరీరంలో హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ కారణంగా వచ్చే వ్యాధి ఇది. థైరాయిడ్ ఫలానా వయసు వారికే వస్తుందని, ఫలానా వ్యక్తులకే వస్తుందనేం లేదు. పిల్లల నుంచి పెద్దల వరకూ.. బక్కగా ఉన్నోళ్ల నుంచి లావుగా ఉన్నవారి వరకూ ఎవరికైనా వస్తుంది. థైరాయిడ్ బాధితులు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఇందులో రెండు రకాల థైరాయిడ్స్ ఉన్నాయి. హైపో, హైపర్. థైరాయిడ్ వల్ల లావుగా అవుతారు.. అలాగే బక్కగా కూడా అవుతారు. థైరాయిడ్ ఉన్నవారు ఖచ్చితమైన డైట్ ను పాటించాలని నిపుణులు చెబుతుంటారు. మరి థైరాయిడ్ ఉన్నవారు అన్నం తినొచ్చా ? తినకూడదా ? తింటే ఏమవుతుంది ? దీని గురించి నిపుణులు ఏం చెప్పారో తెలుసుకుందాం. అన్నంలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, షుగర్ స్థాయిలు పెరుగుతాయని చెబుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు అన్నం అస్సలు తినకూడదు. వైట్ రైస్ కు బదులుగా బ్రౌన్ రైస్ తినాలి. ఎందుకంటే.. బియ్యంలో ఉండే గ్లూటెన్ అనేది థైరాయిడ్ కు హానికరం. ఇది శరీరంలోని యాంటీ బాడీలను తగ్గించే ప్రొటీన్. థైరాక్సిన్ హార్మోన్ తో సమస్యలను కలిగిస్తుంది. అంతేకాదు.. బియ్యంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం తినడం వల్ల మెటబాలిక్ సిండ్రోమ్, థైరాయిడ్, టైప్ 2 డయాబెటీస్ తో పాటు.. స్ట్రోక్ కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. థైరాయిడ్ ఉన్నవారు అన్నం ఎక్కువగా తింటే బరువు పెరుగుతారట. రోటీలో ఉండే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు బియ్యంలో తక్కువగా ఉంటాయి. అలాగే సూక్ష్మపోషకాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు వీలైనంత వరకూ వైట్ రైస్ కు దూరంగా ఉండాలి. ఒకవేళ తినాలనుకుంటే మాత్రం అన్నంలో కూర ఎక్కువగా కలుపుకోవాలి. ఇలా తింటే ప్రొటీన్ ఎక్కువగా అందుతుంది.

## మీరు కూడా మద్యం తాగుతున్నారా..
## అయితే ఈ విషయాలు తప్పకుండా తెలుసుకోవాల్సిందే?



ధూమపానం,మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా కూడా వాటిని తాగడం మాత్రం మానుకోరు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని మద్యం సీసాల పైనే రాసి ఉంటారు. ఈ మద్యాన్ని అతిగా సేవించడం వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తాయి అని తెలిసినా కూడా ఆ మాటలను పెడచెవిన పెట్టేస్తూ ఉంటారు. కొంతమంది ఎప్పుడో ఒకసారి మద్యాన్ని సేవిస్తే మరి కొంతమంది ప్రతి రోజు మద్యాన్ని సేవిస్తూనే ఉంటారు. చుక్క పడినదే రోజు గడవని వారు కూడా చాలామంది ఉన్నారు. అలా మద్యానికి బాగా అడిక్ట్ అయిపోయిన వారు ప్రస్తుత రోజుల్లో చాలా ఎక్కువగానే ఉన్నారు. మద్యం సేవించడం వల్ల లాభాలతో పోల్చుకుంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అతిగా మద్యం త్రాగడం వలన ప్రేగులు దెబ్బ తినే అవకాశం ఉంటుంది. ఆహారాన్ని జీర్ణం చేసే శక్తిని కోల్పోతుంది. పోషకాలు, విటమిన్ లను సమర్థవంతంగా గ్రహించకుండా అడ్డుపడవచ్చు. అతిగా మద్యం సేవించడం వలన గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు కలిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఆల్కహాల్ తీసుకోవడం వలన కడుపులోని ఎంజైమ్ లను కూడా చికాకు పెడుతుంది. దీర్ఘకాలిక మంట, అల్సర్ కు దారితీస్తుంది. ఇది అంతర్గత రక్తస్రావానికి దారితీస్తుంది. మద్యపానం ఎక్కువగా చేయడం వలన అధిక రక్తపోటుతో పాటు సహా గుండె సంబంధిత వ్యాధులు కూడా వస్తాయి. రక్తనాళాల్లోని కండరాలను ప్రభావితం చేస్తుంది. దానిని చాలా వరకు దెబ్బతీస్తుంది. ఆల్కహాల్ తీసుకున్న తర్వాత అది కడుపుపై చెడు ప్రభావాన్ని చూపుతోంది. ఒకేసారి ఆల్కహాల్ ఎక్కువగా త్రాగడం వలన జీర్ణక్రియ కూడా దెబ్బతింటుంది. ఆల్కహాల్ వలన మెదడు జ్ఞాపకశక్తి సామర్థ్యం తగ్గుతుంది. ఆల్కహాల్ మెదడుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మెదడు పనితీరు మందగిస్తుంది. పాదాలు, చేతుల్లో, తిమ్మిరింపు వంటి సమస్యలు జ్ఞాపకశక్తి సమస్యలు వస్తాయి. ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వలన జీర్ణక్రియకు సహాయపడే ఎంజైమ్ లను, ఈ శరీరం గ్లూకోస్ నియంత్రించడంలో సహాయపడే హార్మోన్లను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాస్ లో మంటను కలిగిస్తుంది. ప్యాంక్రియాస్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వలన పేగుపూత వ్యాధికి కారణం అవుతుంది. ముఖ్యంగా పేగుల్లో ఆల్కహాల్ రసాయన చర్య ద్వారా ప్రేగులను దెబ్బతీస్తుంది. ఆల్కహాల్ కు దూరంగా ఉండటం వలన ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు.

## మార్నింగ్ టీ బదులుగా ఇది తాగితే చాలు..
# పొట్ట తగ్గడంతో పాటు మరెన్నో లాభాలు?



చాలామందికి నిద్రలేచిన వెంటనే టీ, కాఫీలు తాగడం అలవాటు. అయితే ఎక్కువ శాతం మంది టీ లు ఎక్కువగా తాగుతూ ఉంటారు. అయితే ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు అని వైద్యులు ఎంత చెప్పినా కూడా వినిపించుకోకుండా అలాగే చేస్తూ ఉంటారు. దీనివల్ల క్రమంగా అనేక రకాలు అనారోగ్య సమస్యల బారిన పడుతూ ఉంటారు. అయితే మార్నింగ్ టీ తాగే అలవాటు ఉన్నవారు టీ కి బదులుగా ఇప్పుడు మనం తెలుసుకోబోయే ఒక పానీయాన్ని తాగడం వల్ల ఎన్నో రకాల లాభాలను పొందవచ్చు. ఇంతకీ ఆ పానీయం ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేసవికాలంతో పాటు చాలామంది సీజన్ తో సంబంధం లేకుండా కూల్ డ్రింకులు తాగుతూ ఉంటారు. సందర్భం ఏదైనా కూడా చాలామంది కూల్ డ్రింక్స్ తాగడానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. కూల్ డ్రింక్స్ వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తాయన్న విషయం మనందరికీ తెలిసిందే. ఎక్కువగా కూల్ డ్రింక్స్ తాగుతూ ఉంటారో వారు తొందరగా బరువు పెరుగుతారు. వాస్తవానికి కూల్ డ్రింక్స్ లో షుగర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్ తో పాటు గ్యాస్ కూడా ఉంటుంది. కాబట్టి వీటిని బదులుగా నిమ్మకాయ చూసిన తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. నిమ్మకాయలు విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక నిమ్మకాయని పూర్తిగా మనం తీసుకుంటే 18.6 విటమిన్ సి మనకు లభిస్తుంది. ఈ నిమ్మకాయ జ్యూస్ తాగడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. శరీరానికి కావాల్సిన ఎనర్జీ కూడా లభిస్తుంది. కాబట్టి నిత్యం ఉదయాన్నే పరగడుపున నిమ్మరసం తాగితే అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. అలాగే తొందరగా బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే పరిగడుపున గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసాన్ని కలుపుకొని తాగటం అలవాటు చేసుకోవాలీ. ఇలా చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటు ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

# సాధారణ తలనొప్పి లేదా మైగ్రేన్ తలనొప్పి ఎలా గుర్తించాలి దాని లక్షణాలు మరియు కారణాలను తెలుసుకోండి



తలనొప్పి: తలనొప్పి సాధారణం. నేటి జీవితంలో దీనికి ముఖ్యమైన కారణం మారుతున్న రోజువారీ దినచర్య, ఇందులో నిద్రించడానికి లేదా మేల్కోవడానికి సమయం ఉండదు. సాధారణంగా ప్రజలు తలలో ఏ రకమైన నొప్పినైనా మైగ్రేన్‌గా పరిగణిస్తారు, అయితే వాస్తవం ఏమిటంటే మైగ్రేన్ మరియు సాధారణ తలనొప్పి భిన్నంగా ఉంటాయి. మైగ్రేన్ యొక్క ప్రధాన లక్షణం తలనొప్పి అయితే ఇది సాధారణ తలనొప్పికి భిన్నంగా ఉంటుంది. మీ తలలో నొప్పి మైగ్రేన్ వల్ల అని అస్సలు అవసరం లేదు. మైగ్రేన్‌లో, సాధారణంగా తలకు కుడి లేదా ఎడమ వైపున నొప్పి ఉంటుంది. మైగ్రేన్ ఒక తీవ్రమైన వ్యాధి, ఇది సులభంగా చికిత్స చేయబడదు. మైగ్రేన్ నొప్పి కొన్ని గంటల నుండి చాలా రోజుల వరకు ఉంటుంది. అందువల్ల, మీరు తలనొప్పి మరియు మైగ్రేన్ మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం మరియు ఇది జరిగితే, మీరు సరిగ్గా చికిత్స చేసుకోవచ్చు. కాబట్టి ఈ రోజు మనం మీకు మైగ్రేన్ మరియు సాధారణ తలనొప్పికి మధ్య తేడాను తెలుసుకుందాం. జర్మనీలోని ఒక పరిశోధనా బృందం తలనొప్పి ఫ్రీక్వెన్సీ, మెడ నొప్పి మరియు ముఖ కండరాల ట్రిగ్గర్ పాయింట్ల మధ్య కనెక్షన్‌లను విశ్లేషించడానికి 50 మంది రోగులలో మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ అధ్యయనం చేసింది. వారు ప్రత్యేకంగా ట్రాపెజియస్ కండరాలపై దృష్టి పెట్టారు, ఒక జత పెద్ద, త్రిభుజాకార కణజాలం మెడ మరియు భుజాల వెనుక భాగంలో విస్తరించి తల మరియు భుజం బ్లేడ్‌లకు దారి తీస్తుంది. టెన్షన్-టైప్ తలనొప్పి మరియు మైగ్రేన్‌లు రెండింటితో బాధపడుతున్న వారు ఆ మెడ కండరాలలో అధిక ఒత్తిడిని చూపించారని పరిశోధకులు కనుగొన్నారు. పరిశోధకులు తీసుకున్న %వీ=×% స్కాన్‌లలో పాల్గొనేవారు తల మరియు మెడ నొప్పిని ఎదుర్కొన్న రోజులలో, వారు వారి మెడపై కూడా ఎక్కువ స్థాయి ఒత్తిడిని ప్రదర్శించారని, ఆ కండరాలు ఎర్రబడినట్లు సూచించాయి. ఇది మెడలో ఇన్ఫ్లమేషన్ - చెడు భంగిమ, నిద్ర లేకపోవడం, గాయం మరియు ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల అభివృద్ధి చెందుతుంది - టెన్షన్ తలనొప్పి మరియు మైగ్రేన్‌లతో ముడిపడి ఉండవచ్చని నిపుణులు నిర్ధారించారు. సాధారణ తలనొప్పి మైగ్రేన్ తలనొప్పి తేడా తెలుసుకుందాం. తలనొప్పి అంటే ఏమిటి సాధారణ తలనొప్పికి కారణాలు కూడా భిన్నంగా ఉంటాయి. అలసట, ఆకలి, నిద్రలేమి వంటి కారణాల వల్ల ఇది జరుగుతుంది. ఈ నొప్పి తాత్కాలికం, ఇది కూడా కొంత సమయం తర్వాత నయమవుతుంది. సాధారణ తలనొప్పిలో, తల యొక్క రెండు భాగాలలో కళ్ళ చుట్టూ నొప్పి ఉంటుంది, అయితే మైగ్రేన్‌లో, తల వెనుక భాగంలో లేదా తల సగం భాగంలో నొప్పి ఉంటుంది. ఈ నొప్పి తేలికపాటి నుండి తీవ్రమైన వరకు ఉంటుంది. తలనొప్పి 30 నిమిషాల నుండి ఒక వారం వరకు ఎక్కడైనా ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, తలనొప్పికి అత్యంత సాధారణ కారణం ఒత్తిడి. ఈ రకమైన తలనొప్పి ఒత్తిడి, కండరాల ఒత్తిడి మరియు ఆందోళన కారణంగా సంభవిస్తుంది. ఇప్పుడు మైగ్రేన్ గురించి తెలుసుకుందాం. మైగ్రేన్ అంటే ఏమిటి మీకు మీ తలలో ఒక భాగంలో తీవ్రమైన నొప్పి మొదలవుతుంది మరియు ఎవరైనా మిమ్మల్ని సుత్తితో కొట్టినట్లు అనిపిస్తుంది. ఈ నొప్పి తల సగం భాగంలో వస్తుంది, కానీ కొన్నిసార్లు ఇది మొత్తం భాగంలో కూడా సంభవించవచ్చు. నొప్పి యొక్క ఈ పరిస్థితి కొన్ని గంటల నుండి కొన్ని రోజుల వరకు ఉంటుంది. ఈ నొప్పిని మైగ్రేన్, హాఫ్ కప్ లేదా హాఫ్ కప్ అంటారు. రక్త నాళాల విస్తరణ మరియు నరాల ఫైబర్స్ నుండి రసాయనాల స్రావం యొక్క మిశ్రమ కారణాలు మైగ్రేన్ తలనొప్పికి కారణమవుతాయి. తలనొప్పి సమయంలో, పుర్రె క్రింద ఉన్న ధమని విస్తరిస్తుంది. దీని కారణంగా, ఒక రసాయనం స్రవించడం ప్రారంభమవుతుంది, ఇది మంట, నొప్పి మరియు రక్త నాళాలు మరింత విస్తరిస్తుంది. మైగ్రేన్‌లో అనేక రకాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా క్లాసికల్ మరియు నాన్-క్లాసికల్ అనే రెండు రకాల మైగ్రేన్‌ల వల్ల ప్రజలు ప్రభావితమవుతారు. మైగ్రేన్ యొక్క కారణాలు మైగ్రేన్ యొక్క ఖచ్చితమైన కారణం ఇప్పటికీ తెలియదు, అయితే ఇది మెదడులోని నరాల సంకేతాలు, రసాయనాలు మరియు రక్త నాళాలను ప్రభావితం చేసే అసాధారణ కార్యకలాపాల ఫలితంగా భావించబడుతుంది. మెదడు కార్యకలాపాల్లో ఈ మార్పుకు కారణాలు ఏమిటో ఇంకా స్పష్టంగా తెలియలేదు. మైగ్రేన్ యొక్క లక్షణాలు ఏమిటి మైగ్రేన్ విషయంలో, తలలో తీవ్రమైన నొప్పి ఉంటుంది, ఇది తలపై ఒకటి లేదా రెండు వైపులా సంభవించవచ్చు. అర్థం, సాధారణ మాటలలో, మైగ్రేన్ నొప్పి ఎవరైనా తలపై సుత్తితో కొట్టినట్లుగా ఉంటుంది. దీని నొప్పి నాలుగు నుండి 72 గంటల వరకు ఉంటుంది. మైగ్రేన్‌లో వికారం సమస్య ఉంది, ఇది వాంతికి కూడా దారితీస్తుంది. మైగ్రేన్ మీ జీర్ణక్రియను పాడు చేస్తుంది మరియు కొంతమందిలో, మైగ్రేన్ సమయంలో రక్తపోటు కూడా తక్కువగా ఉంటుంది. మైగ్రేన్ యొక్క కుటుంబ చరిత్ర ఉన్న వ్యక్తులు ఈ వ్యాధిని పొందే ప్రమాదం మూడు వంతులు ఎక్కువ. మైగ్రేన్ చికిత్సకు నివారణ ఉత్తమ మార్గంగా పరిగణించబడుతుంది. వాస్తవానికి, మైగ్రేన్ నొప్పికి కొన్ని ట్రిగ్గర్లు ఉన్నాయి మరియు వాటిపై శ్రద్ధ వహిస్తే, మైగ్రేన్ నొప్పిని చాలా వరకు నియంత్రించవచ్చు. (నిరాకరణ: ఈ ఆర్టికల్‌లో ఇవ్వబడిన ఆరోగ్య సంబంధిత సమాచారం అంతా సమాచార ప్రయోజనం కోసం వ్రాయబడింది. ఇది ఏదైనా వ్యాధికి నివారణగా లేదా వైద్య సలహాగా చూడకూడదు. ఇక్కడ పేర్కొన్న చిట్కాలు పూర్తిగా ప్రభావవంతంగా ఉంటాయని మేము ఎటువంటి నిర్ధారణ చేయలేము. మా ఏకైక ఉద్దేశం సమాచారాన్ని అందించడమే. దానిని ఇలా తీసుకోవాలి సమాచారం మాత్రమే.

## చలికాలంలో రోగనిరోధక శక్తి పెరగాలంటే ఇవి తినాల్సిందే..!



చలికాలం రాగానే మనం తినే తిండి నుంచి బట్టల వరకు అన్నీ మారిపోతాయి. ఈ సీజన్‌లో ప్రజలు తరచుగా చలి నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు. అయినప్పటికీ బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా సులభంగా వైరల్ ఇన్ఫెక్షన్లకు గురవుతారు. ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో కొన్ని ఆహారాలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ సీజన్‌లో అలాంటి కూరగాయలు మార్కెట్లో లభిస్తాయి. అవి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రూట్ వెజిటేబుల్స్ అంటే వేరు కూరగాయలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మంచి మూలం. ఈ సీజన్‌లో ఇటువంటి అనేక రూట్ వెజిటేబుల్స్ అందుబాటులో ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రూట్ వెజిటేబుల్స్ ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శీతాకాలంలో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. క్యారెట్‌జి చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఎర్రటి క్యారెట్లే దర్శనమిస్తున్నాయి. బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండే క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీవక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. అల్లం చలికాలంలో అల్లంను ఆహారంలో చేర్చుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే వివిధ పోషకాలు జీవక్రియను ప్రోత్సహిస్తాయి. జింజెరాల్, షోగోల్ వంటి దాని సమ్మేళనాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. అదనంగా దాని థర్మోజెనిక్ స్వభావం శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. తద్వారా జీవక్రియ కార్యకలాపాలను పెంచుతుంది. చిలగడదుంప మీరు డయాబెటిక్ పేషెంట్ అయితే చిలగడదుంప మీకు చాలా మేలు చేస్తుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్, విటమిన్ ఎ, సి, బీటా కెరోటిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే చిలగడదుంప శీతాకాలంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ సహజ తీపి కూరగాయలలో అధిక ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. ఇది ఇన్సులిన్ నిరోధకత అవకాశాన్ని కూడా తగ్గిస్తుంది. ముల్లంగి ముల్లంగిలో ఉండే గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు ఆహారాన్ని విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌లను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పోషకాల శోషణను ప్రోత్సహిస్తుంది. జీవక్రియ చర్యలకు మద్దతు ఇవ్వడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిజి భారతీయ ఆహారంలో ముఖ్యమైన భాగమైన వెల్లుల్లి ఆహార రుచిని మెరుగుపరచడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. వెల్లుల్లిలో అల్లిసిన్, ఇతర సల్ఫర్ సమ్మేళనాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గించడం ద్వారా జీవక్రియ చర్యలను ప్రోత్సహిస్తాయి. ఇది జీవక్రియ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

## చలికాలంలో గుండెపోటు రాకుండా ఉండాలంటే ఇవి చేయాల్సిందే..!



పెరుగుతున్న చలితో అనేక ఆరోగ్య సంబంధిత సమస్యల ప్రమాదం కూడా పెరుగుతుంది. ఈ సీజన్‌లో మన రోగనిరోధక శక్తి తరచుగా చాలా బలహీనంగా మారుతుంది. దీని కారణంగా మనం సులభంగా అంటు వ్యాధులు, కాలానుగుణ వ్యాధుల బారిన పడతాము. ఇది మాత్రమే కాదు.. ఈ కాలంలో అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం కూడా గణనీయంగా పెరుగుతుంది. చలికాలంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. అయితే ఈ కాలంలో హృద్రోగులు (%ఎముఖీౌౌఖఎని ఝంవం%) తమను తాము ప్రత్యేకంగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సీజన్‌లో గుండెపోటు ముప్పు పెరుగుతుంది. కఠినమైన చలికాలంలో మన జీవనశైలి తరచుగా చాలా మారుతుంది. చలికాలంలో బద్ధకం కారణంగా ప్రజలు తరచుగా శారీరక శ్రమను తగ్గించుకుంటారు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు లేదా మీ చుట్టుపక్కల ఎవరైనా హార్ట్ పేషెంట్ అయితే మీరు ఈ సీజన్‌లో వారిని ఈ మార్గాల్లో జాగ్రత్తగా చూసుకోవచ్చు. శీతాకాలంలో గుండెపోటు ఎందుకు వస్తుంది? చలికాలం వచ్చిందంటే గుండెపోటు కేసులు చాలా వేగంగా పెరుగుతాయి. అయితే చలికాలంలో గుండెపోటు కేసులు ఎందుకు పెరుగుతాయో మీరు ఆలోచిస్తున్నారా?. ఎందుకంటే శీతాకాలంలో చలి కారణంగా మీ రక్తనాళాల పని తీరు తగ్గుతుంది. దీని కారణంగా మీ రక్తపోటు పెరుగుతుంది. మరియు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీ హృదయ స్పందన రక్తపోటును పెంచుతుంది. ఇది గుండె జబ్బులకు ప్రమాద కారకం. ఇటువంటి పరిస్థితిలో శీతాకాలంలో గుండె జబ్బుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తినండి శీతాకాలం ఆహారం పరంగా ఉత్తమ సీజన్‌గా పరిగణించబడుతుంది. ఈ సీజన్‌లో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మీ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం చాలా ముఖ్యం. శీతాకాలంలో ఆరోగ్యకరమైన గుండె కోసం మీరు మీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, గింజలు, పౌల్ట్రీ, తృణధాన్యాలు వంటి ఆహారాలను చేర్చుకోవచ్చు. అలాగే మద్యం, ధూమపానం, అదనపు చక్కెర, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ ఉన్న ఆహారాలు కూడా ఈ కాలంలో దూరంగా ఉండాలి. చలికాలంలో దాహం తక్కువగా ఉండటం వల్ల ప్రజలు తక్కువ నీరు తాగుతారు. అయితే ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యంగా ఉండాలంటే హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. హైడ్రేటెడ్‌గా ఉండటం వల్ల శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఒత్తిడి కంట్రోల్ చేయండి ఈ రోజుల్లో ప్రజల జీవనశైలి, చాలా కారణాల వల్ల ఒత్తిడికి గురవుతున్నారు. పేలవమైన మానసిక ఆరోగ్యం లేదా ఒత్తిడి మన గుండెపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇటువంటి పరిస్థితిలో మీరు నిపుణుడి సహాయంతో ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నించవచ్చు. వెచ్చని బట్టలు ధరించండి శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే చలి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడం చాలా ముఖ్యం. దీనికి సరైన ఆహారపు అలవాట్లే కాకుండా సరైన డ్రెస్సింగ్ కూడా చాలా ముఖ్యం. అందువల్ల శీతాకాలంలో మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి వెచ్చని, లేయర్డ్ దుస్తులను ధరించండి. ఇంటి లోపల వ్యాయామం శీతాకాలంలో మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి వ్యాయామం చేయండి. కానీ చల్లని వాతావరణంలో బయట వ్యాయామం చేయకూడదని గుర్తుంచుకోండి. ఇటువంటి పరిస్థితిలో ఇలా చేయడం మీ గుండెకు హానికరం. అందువల్ల ఇంటి లోపల మాత్రమే వ్యాయామం చేయడానికి ప్రయత్నించండి.

## వింటర్లో క్యారెట్ జ్యూస్ తాగితే కళ్ళు..ఎముకలు మాత్రమే కాదు ఈ 6 ప్రయోజనాలు మీకు ఖచ్చితంగా లభిస్తాయి.



చలికాలం ప్రారంభం కాగానే ఆహారం పూర్తిగా మారిపోతుంది. కూరగాయల నుండి పండ్ల వరకు. ఇప్పుడు క్యారెట్ కూడా మార్కెట్‌లోకి రావడం మొదలైంది. క్యారెట్‌లో ఫ్యాట్ కంటెంట్ తక్కువగా ఉంటుంది, కానీ సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్, ప్రోటీన్, విటమిన్ ఎ, డి, సి, బి6 మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషక విలువల వల్ల చెవి నొప్పి, నోటి దుర్వాసన, కడుపునొప్పి మొదలైన వ్యాధులకు క్యారెట్ వేర్లు, పండ్లు, గింజలు ఔషధంగా ఉపయోగపడతాయి. శీతాకాలంలో క్యారెట్ జ్యూస్‌ని మీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా, మీరు అనేక ప్రయోజనాలను పొందవచ్చు . మిమ్మల్ని సర్ ప్రైజ్ చేసే ఆ ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. క్యారెట్ జ్యూస్‌లో ఉండే పోషకాలు క్యారెట్ రసం కడుపు మరియు కళ్లకు చాలా ఆరోగ్యకరమైనది. ఇందులో ఉండే పోషకాల గురించి చెప్పాలంటే, ఇందులో ఫైబర్, ప్రొటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్, జింక్, పొటాషియం, ఫాస్పరస్, థయామిన్, కాపర్, విటమిన్ ఎ, సి, డి, కె మొదలైన అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ఆరోగ్యకరమైన శరీరం అవసరం. కంటి చూపుకు మేలు చేస్తుంది క్యారెట్ రసం బీటా కెరోటిన్, లుటిన్ మరియు జియాక్సంతిన్‌లతో సహా కెరోటినాయిడ్స్ యొక్క అద్భుతమైన మూలం. ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవిగా పరిగణించబడతాయి. క్యారెట్లు మీ కళ్లకు మేలు చేస్తాయి మరియు విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ లోపం కంటి చూపును బలహీనపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, కంటి చూపును మెరుగుపరచడానికి ప్రతిరోజూ క్యారెట్ జ్యూస్ తాగండి. బ్లడ్ షుగర్ నియంత్రణలో మేలు చేస్తుంది క్యారెట్‌లో మాంగనీస్, మెగ్నీషియం మరియు కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ డయాబెటిక్ పేషెంట్లు దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం మానుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంచడంలో మేలు చేస్తుంది ఒక గ్లాసు క్యారెట్ రసంలో అనేక ఖనిజాలు ఉంటాయి, ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ కె, ఫాస్పరస్ మరియు పొటాషియం ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, పొటాషియం అధికంగా ఉండే క్యారెట్లు మీ రక్త నాళాలు మరియు ధమనులను సడలించడంలో సహాయపడతాయి. ఇది సోడియం యొక్క దుష్ప్రభావాలను తటస్థీకరిస్తుంది. ఇది అథెరోస్క్లెరోసిస్ మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మీరు దీన్ని కూరగాయలు, సూప్‌లు మరియు రసాలలో చేర్చవచ్చు. దగ్గును నయం చేయడానికి ఉపయోగపడుతుంది క్యారెట్ రసాన్ని పంచదార మిఠాయి, ఎండుమిర్చి కలిపి తాగితే దగ్గు నయమవుతుంది. దగ్గు సమస్య నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. చలికాలంలో దగ్గును నయం చేయడానికి ఇది గొప్ప ఔషధం. గుండె జబ్బులను నివారిస్తాయి చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే క్యారెట్ జ్యూస్ తాగండి. దాని సాధారణ వినియోగంతో, కొలెస్ట్రాల్ స్థాయి కూడా సమతుల్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటే, అధిక రక్తపోటు మరియు ఇతర గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా చాలా వరకు తగ్గుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తాయి జీర్ణవ్యవస్థను బలంగా ఉంచడంలో క్యారెట్ జ్యూస్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. మలబద్ధకం మరియు జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా క్యారెట్ జ్యూస్ తాగాలి. ఫైబర్ కడుపుని శుభ్రపరచడంలో సహాయపడుతుంది.

## బరువు పెరగాలనుకుంటున్నారా ? అయితే వీటిని తినండి..



బరువు తగ్గడమే కాదు.. పెరగడం కూడా చాలామంది సమస్య. ఎముకలు పైకి కనిపించేంత సన్నగా ఉండేవారు కూడా ఉంటారు. ఇలా సన్నగా ఉన్నవారు బరువు పెరిగేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. బరువు పెరగాలని జంక్ ఫుడ్ తింటారు. దానివల్ల కొవ్వు పెరుగుతుంది కానీ.. కండ పెరగదు. అందుకే కండను పెంచే ఆహారాలను తీసుకోవాలి. అందులోభాగంగా.. మాంసాన్ని ఎక్కువగా తింటారు. కానీ.. అందరూ వీటిని తినలేరు. తక్కువ ఖర్చుతో.. సులభంగా కండను పెంచే ఆహారాలున్నాయి. అయితే.. బరువు పెరగాలనుకునేవారిలో అరుగుదల, ఆకలి రెండూ ఎక్కువగా ఉండాలి. అలాగే మలబద్ధకం సమస్య లేకుండా చూసుకోవాలి. ముందుగా రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు లేదా.. మామూలు నీరు తాగి సుఖవిరేచనం అయ్యేలా చూసుకోవాలి. బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా నానబెట్టిన పల్లీలను రెండు గుప్పెళ్ల మోతాదులో తీసుకోవాలి. ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము, మొలకెత్తిన గింజలు, 10 ఖర్జూరపండ్లను తీసుకోవాలి. వీటితో పాటు సపోట, జామ, అరటి వంటి పండ్లను కూడా తీసుకోవాలి. వీటన్నింటినీ తినడం వల్ల ప్రొటీన్ లభిస్తుంది. మధ్యాహ్నం వరకూ నీటిని తాగుతూ ఉండాలి. మధ్యాహ్న భోజనంలో ముడిబియ్యం అన్నం, జొన్న అన్నం, కొర్రల అన్నం వంటి వాటిని 60 శాతం, 20 శాతం ఆకుకూర పప్పు, 20 శాతం కూరలు ఉండేలా చూసుకోవాలి. అప్పుడప్పుడు సోయా గింజలు, మిల్ మేకర్ కూరలను కూడా తినాలి. భోజనం తర్వాత సాయంత్రం 6 గంటల వరకూ నీరు తాగుతుండాలి. ఇతర ఆహారాన్ని తీసుకోకూడదు. 6 గంటలకు పుచ్చగింజల పప్పు, ప్రొద్దు తిరుగుడు పప్పు, గుమ్మడి గింజల పప్పు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా వంటి వాటిని నానబెట్టి తీసుకోవాలి. తర్వాత అరటిపండ్లు, సపోటా, సీతాఫలం, ఎండు ఖర్జూరాలని 7 గంటల్లోగా తినాలి. ఇలా చేస్తే డైట్ కంట్రోల్ లో ఉండటంతో పాటు.. కండ పెరిగి హెల్దీగా వెయిట్ పెరుగుతారు.



# 50 ఏళ్ళ వయసులో.. ఆ మెరుపేంటీ నమ్రత గారు



మహేష్ బాబు సతీమణి నమ్రత శిరోద్కర్ ఇప్పుడంటే ఇద్దరు పిల్లల తల్లిగా ఘట్టమనేని ఇంటి కోడలిగా ఫ్యామిలీ బాధ్యతను ఎంతో సక్రమంగా కొనసాగిస్తున్నారు. కానీ ఒకప్పుడు ఆమె మోడల్ గా అటు బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ ఇటు సౌత్ ఇండస్ట్రీలోనూ ఒక వెలుగు వెలిగారు. చాలా తక్కువ టైం లోనే మోడల్ గా మంచి క్రేజ్ అందుకున్న ఆమె రెండుసార్లు మిస్ ఇండియా ప్రపంచంలో కిరీటాన్ని కూడా సొంతం చేసుకున్నారు. ఎన్నో ఫ్యాషన్ ఈవెంట్స్ లలో పాల్గొన్న నమ్రతకు ఆ ప్రపంచంలో ఎనలేని గుర్తింపు అయితే దక్కింది. ఇక మహేష్ బాబును పెళ్లి చేసుకున్న తర్వాత పూర్తిస్థాయిలో కుటుంబ బాధ్యతను స్వీకరించిన విషయం తెలిసిందే. నటిగా సినిమాలు చేయకపోయినప్పటికీ నిర్మాతగా కొన్ని డిఫరెంట్ సినిమాలను తెరపైకి తీసుకువచ్చే ప్రయత్నం అయితే చేస్తున్నారు. ఇక నమ్రత ఫ్యామిలీ విషయంలో ఎంత పద్ధతిగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తన పిల్లల పెంపకం బాధ్యతను ఎక్కువగా తనే తీసుకుంది. మహేష్ కూడా ఫ్యామిలీ లైఫ్ తో వీలైనంత ఎక్కువ టైమ్ స్పెండ్ చేసే విధంగా ఆమె ప్రణాళికలు రచిస్తూ ఉంటారు. ఇక అప్పుడప్పుడు సోషల్ మీడియాలో కూడా నమ్రత పోస్ట్ చేసే ఫోటోలు వైరల్ గా మారుతూ ఉంటాయి. ఇక రీసెంట్ గా ఆమె రంజాన్ పర్వదినాన పోస్ట్ చేసిన ఒక ఫోటో ఎంతగానో అట్రాక్ట్ చేస్తుంది. పండగకు తగ్గట్టుగా ట్రెడిషినల్ తరహాలోనే ఆమె ప్రత్యేకంగా హైలైట్ అవ్వడం విశేషం. తన డ్రెస్ స్టైల్ తో కూడా ఎప్పటికప్పుడు నమ్రత ఎంతగానో ఆకట్టుకుంటూ ఉంటారు. ఇక తన నడవడికతో ఆమె ఒక్కసారిగా తనలోని మోడల్ ను కూడా బయటకు తీసింది అని నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. అంతే కాకుండా ఆమె వయసు 50 దాటినా ఇంకా అదే మెరుపు కనిపిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. నమ్రత మొదట మహేష్ బాబుతో వంశీ అనే సినిమా చేసిన విషయం తెలిసిందే. ఇక ఆ సినిమాతోనే వారిద్దరు ప్రేమలో పడ్డారు. అనంతరం తెలుగులో కేవలం అంజి సినిమాలోనే ఆమె నటించారు. ఇక ఆ తర్వాత కొన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ హిందీలో సినిమాలు చేసి పెళ్లి తర్వాత పూర్తిస్థాయిలో నటనకు స్వస్తి చెప్పారు. భవిష్యత్తులో కూడా తాను నటిగా కనిపించే అవకాశం ఉండదు అని తన నిర్ణయం ప్రకారమే ఒక ఫ్యామిలీ ఉమెన్ లా ఉండడానికి ఇష్టపడుతున్నట్లుగా ఆమె వివరణ ఇచ్చారు. ఇక నిర్మాతగా మాత్రం ప్రయోగాత్మకమైన సినిమాలు నిర్మిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. చివరగా మేజర్ అనే సినిమాను నమ్రత నిర్మించిన విషయం తెలిసిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ ను అందుకుంది.

# అందాల బోల్డ్ యానిమల్ షో అదుర్స్

గత ఏడాది చివర్లో వచ్చిన యానిమల్ సినిమా ఎంతటి సంచలన విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో హీరోయిన్ గా రష్మిక మందన్న నటించగా, కీలక పాత్రలో తృప్తి డిమ్రి నటించింది. రష్మిక మందన్న పాత్ర కంటే కూడా ఎక్కువగా తృప్తి పోషించిన జోయా పాత్ర కు ఆధరణ దక్కింది. రణబీర్ కపూర్ తో తృప్తి డిమ్రి చేసిన రొమాన్స్ కు కుర్రకారు ఫిదా అయ్యారు. అంతకు ముందు వరకు తృప్తి గురించి పెద్దగా తెలియదు. ఆమె బాలీవుడ్ ప్రేక్షకుల్లో కొద్ది మందికి మాత్రమే సుపరిచితురాలు. కానీ ఇప్పుడు ఆమె సోషల్ మీడియాను పాన్ ఇండియా రేంజ్ ప్రేక్షకులు ఫాలో అవుతున్నారు. అన్ని భాషల ప్రేక్షకులు కూడా ఆమెను అభిమానిస్తూ ఉన్నారు. అలాంటి అందాల తృప్తి డిమ్రి సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా నెటిజన్స్ దృష్టిని ఆకర్షించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా మరోసారి తృప్తి డిమ్రి అందాల షో తో అదరగొట్టింది. థైస్ అందాలను చూపిస్తూ చాలా ట్రెండీ అండ్ స్టైలిష్ లుక్ లో కెమెరా కు ఫోజ్ ఇచ్చింది. కన్నుల విందు చేసే విధంగా, చూపు తిప్పుకోనివ్వని అందంతో తృప్తి ఇచ్చిన అందాల ఫోటో ఫోజ్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. యానిమల్ క్రేజ్ తో ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి.





# సామ్ ఫోటో షూట్.. డీసెంట్ వర్సెస్ బోల్డ్



సమంత రూత్ ప్రభు ఇటీవలే నటనలో తన కంబ్యాక్ గురించి ఘనంగా ప్రకటించింది. కెరీర్ పరంగా బిజీ అయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, వరుస చిత్రాల్లో నటిస్తానని తెలిపింది. సిటాడెల్ ప్రమోషన్స్ తో ప్రారంభమైన సామ్ తదుపరి వేరొక భారీ చిత్రాన్ని ప్రకటిస్తుందని అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. అయితే సామ్ నుంచి ఆ ప్రకటన వెలువడే వరకూ సోషల్ మీడియాల్లో అభిమానులను యంగేజ్ చేసేందుకు వేడెక్కించే ఫోటోషూట్లతో దూసు కొస్తోంది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో సామ్ స్పీడ్ పెంచింది. బోల్డ్ ఫోటోషూట్లతో ఆశ్చర్యపరు స్తోంది. తాజాగా మరో స్పెషల్ బోల్డ్ ఫోటోషూట్ తో ఆకట్టుకుంది. సమంత వైట్ అండ్ క్రీమ్ కలర్ బ్లేజర్ ధరించి బాటమ్ లెస్ లుక్ తో గుబులు రేపింది. ఎంపిక చేసుకున్న కాస్ట్యూమ్ కి తగ్గట్టే చేతికి గడియారాలు మ్యాచ్ అయ్యాయి. సామ్ స్టన్నింగ్ లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. మయోసిటిస్ నుండి కోలుకున్న తర్వాత సమంతా పూర్తి ఫిట్ లుక్ కోసం చాలా ప్రయత్నించింది. దానికోసం గ్యాప్ తీస్కుంది. ఈ వ్యూహం బాగానే వర్కవుటైంది. తదుపరి అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్, సిటాడెల్: హనీ బన్నీ విడుదల కోసం సమంత వేచి చూస్తోంది. హనీ బన్నీ ప్రచారం కోసం సామ్ సిద్ధమవుతోంది.అలాగే సల్మాన్ ఖాన్ సరసన తదుపరి చిత్రంలో నటించే అవకాశం ఉందని ఇంతకుముందు కథనాలొచ్చాయి. కానీ ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటనా లేదు. తాప్సీ నిర్మాణ సంస్థలోను సమంత నటిస్తుందని కథనా లొస్తున్నాయి.

# 40 లోనూ కత్తి లాంటి అందం





సరిగ్గా 20 ఏళ్ల క్రితం టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేష్ నటించిన మల్లీశ్వరి సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కత్రీనా కైఫ్. టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చినా బాలీవుడ్ లోనే కత్రీనా కి మంచి గుర్తింపు దక్కింది. చాలా తక్కువ సమయంలోనే హిందీ ప్రేక్షకులు కత్రీనా ను స్టార్ హీరోయిన్ గా మార్చేశారు. సినిమా ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలుగా వరుసగా సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. ఇటీవలే కత్రీనా వయసు నాలుగు పదులకు చేరింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయ్యింది, పైగా నాలుగు పదుల వయసు.. అయినా కూడా అందం విషయంలో పాతికేళ్ల పడుచు అమ్మాయితో పోటీ అన్నట్లుగా అందంగా కనిపిస్తూ ఉంది.పెళ్లి అయిన తర్వాత కూడా ఈ అమ్మడు సినిమాల జోరు తగ్గించలేదు. అలాగే సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటో షూట్స్ తగ్గించలేదు. మొత్తానికి 40 లోనూ అందం విషయంలో తనకు తానే సాటి అన్నట్లుగా ఇలాంటి పిక్స్ తో ప్రేక్షకులకు కన్నుల విందు చేస్తుంది. తాజా మినీ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేయడంతో పాటు థైస్ అందాలను చూపిస్తూ ముద్దుగుమ్మ కత్రీనా కైఫ్ కన్నుల విందు చేస్తుంది. ఇంకా కూడా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తూ ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున కమిట్ అవుతూ వస్తుంది. ఇటీవల విజయ్ సేతుపతితో కలిసి మెరీ క్రిస్మస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కత్రీనా కైఫ్ నటన కి మంచి మార్కులు పడ్డాయి. ఈ మధ్య కాలంలో గ్లామర్ పాత్రలు మాత్రమే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు కూడా చేస్తూ ఉంది. మరో పదేళ్ల పాటు కత్రీనా అందం కత్తిలాంటి అందం అనడంలో సందేహం లేదు.